ప్రజాశక్తి

బుధవారం 1 మార్చి 2023 8 పేజీలు

గుంటూరు పల్నాడు

తెనాలికి సిఎం వరాలు

- ఎమ్మెల్యే ప్రతిపాదించిన ఐదు పనులకు ఆమోదం
- రూ.43కోట్లు మంజూరుకు హామీ

బటన్ నొక్కి రైతు భరోసాను జమ చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

యంత్రాలను పరిశీలిస్తున్న సిఎం

ప్రజాశక్తి-తెనాలి, తెనాలి రూరల్

తెనాలి నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వరాలు జల్లు కురిపించారు. రూ.43 కోట్ల మంజూరుకు ఆమోదం తెలిపారు. రైతు భరోసా-పిఎం కిసాన్, ఇన్‌పుట్ సబ్సిడీ పంపిణీని రాష్ట్ర వ్యాప్త కార్యక్రమాన్ని తెనాలిలో సిఎం మంగళవారం ప్రారంభించారు. ఇందులో భాగంగా స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ సభా ముఖంగా ప్రధానమైన ఐదు సమస్యలను సిఎంకు వివరించి, వాటికి నిధులు మంజూరు చేయాల్సిందిగా కోరారు. దీనిపై స్పందించిన సిఎం ఆమోదం తెలిపి తక్షణమే నిధులు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. వాటిలో ప్రధానంగా శిథిలావస్థకు చేరిన పురపాలక సంఘ భవన నూతన నిర్మాణానికి రూ.15 కోట్లు, ఎస్సీల శ్మశాన స్థలాలకు భూసేకరణ నిమిత్తం రూ.9 కోట్లు, షాదీఖానా నిర్మాణానికి రూ.4 కోట్లు, కొల్లిపర మండలంలో అరటి, పసుపు రైతులను దృష్టిలో పెట్టుకుని కొల్లిపరలో మిని మార్కెట్ యార్డు ఏర్పాటు నిమిత్తం రూ.5 కోట్లు, దావులూరు-కొల్లిపర నాలుగులైన్ల రోడ్డు విస్తరణకు రూ.10 కోట్ల మంజూకుకు హామీ ఇచ్చారు.

సిఎంకు ఘన స్వాగతం

ముఖ్యమంత్రి తెనాలి పర్యటన విజయవంతంగా ముగిసింది. తెనాలి వచ్చిన ఆయనకు అధికారులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. కవిరాజా లేఔట్ హెలిప్యాడ్ నుంచి సభాస్థలికి చేరుకున్న ఆయన తొలుత రైతులతో మాట్లాడారు. వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ ఉపకరణాలను ఆయన పరిశీలించారు. తొలుత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. వైద్యారోగ్యశాఖా మంత్రి విడదల రజని, జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనిక్రిస్టీనా, మున్సిపల్ చైర్‌పర్సన్ సయ్యద్ ఖలేదా నశీం జ్యోతి ప్రజ్వలన చేశారు. జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డి ప్రారంభోపన్యాసం చేశారు. రైతులకు ఆసరాగా జిల్లాలో 249 రైతు భరోసా కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. గత మూడున్నరేళ్లలో జిల్లాలో రైతు భరోసా

2లో

కార్యకర్తలకు భరోసా

- నాలుగేళ్ల తరువాత కొత్త ఒరవడికి శ్రీకారం
- రెండు గంటలు ఆలస్యంగా వెళ్లిన సిఎం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ పార్టీ కార్యకర్తలతో మమేకమయ్యేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రయత్నిస్తున్నారు. వైఎస్సార్ రైతు భరోసా సొమ్ము రైతుల ఖాతాల్లో జమ చేసేందుకు వచ్చిన ఆయన క్యాడర్‌కు భరోసా కల్పించేందుకు ప్రాధాన్యమిచ్చారు. గత నాలుగేళ్లుగా కార్యకర్తలు, ద్వితీయ శ్రేణి నాయకులను కలవడం లేదనే విమర్శ నుంచి బయటపడేందుకు ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలు ముగించుకుని వెళ్లే ముందు కార్యకర్తలకు సమయం కేటాయించాలని నిర్ణయించారు. పార్టీలోని వివిధ స్థాయి నాయకులు, కార్యకర్తల్లో నెలకొన్న అసంతృప్తిని తగ్గించేందుకు నియోజకవర్గాల పర్యటనకు వచ్చినప్పుడు వారిని జగన్ కలుస్తున్నారు. వినుకొండ, వలివేరు ప్రాంతాల్లో ఇటీవల జరిగిన సిఎం పర్యటనల్లో ఉదయం పూట ప్రాంగణానికి చేరుకోగానే ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర

2లో

సచివాలయంలో వినతిపత్రం ఇస్తున్న నాయకులు

చేనేత రంగం రక్షణ కోసం ధర్నా

ప్రజాశక్తి-సత్తెనపల్లి

రాష్ట్ర బడ్జెట్లో చేనేత రంగానికి రూ.రెండు వేల కోట్లు కేటాయించాలని, చేనేతపై జిఎస్టి రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు పట్టణంలోని 1, 31 వార్డు సచివాలయం వద్ద మంగళవారం చేనేత కార్మికులు ధర్నా చేశారు. కార్యక్రమానికి సంఘం జిల్లా కార్యదర్శి ఎ.వీరబ్రహ్మం అధ్యక్షత వహించగా రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.శివదుర్గారావు మాట్లాడారు. చేనేత రంగపై సుమారు 2 లక్షల మంది, ఉపవృత్తులపై మరో రెండు లక్షలమంది ఆధారపడి జీవిస్తున్నారని, అలాంటి రంగానికి ప్రభుత్వం గతంలో రూ.200 కోట్లనే బడ్జెట్లో కేటాయించడం దారుణమని అన్నారు. ఆ నిధులు నేతన్న నేస్తం పథకానికే సరిపోతాయని, చేనేత పరిశ్రమకు కేటాయింపులు ఏమీ లేవని అన్నారు. చేనేత సహకార సంఘాలకు 2014 నుండి యారన్ సబ్సిడీ, త్రిఫ్ట్ ఫండ్, రిబేట్, పావలా వడ్డీ అసలు ఇవ్వలేదని, మరోవైపు చేనేతపై కేంద్రం 46 శాతం పన్నులు వేసిందని విమర్శించారు. పన్నుల వల్ల రంగులు, రసాయనాల ధరలు విపరీతంగా పెరిగాయని, పట్టు, సిల్క్ ధరలు 100 శాతం

2లో

సాగర్ ఆయకట్టులో ఆంక్షలు

- 3వ తేదీ నుంచి వారాబందీ
- వరి, మిర్చి పైర్లకు ప్రారంభమైన నీటి ఎద్దడి

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

నాగార్జున జలాశయంలో నీటి నిల్వలు తగ్గడంతో రానున్న నెల రోజుల్లో ప్రస్తుతం ఉన్న పంటలకు కుడి కాల్వ ద్వారా వారాబందీ విధానంలో నీటి సరఫరాకు అధికారులు నిర్ణయించారు. మార్చి 3 నుంచి 9 రోజులు ఆన్, ఆరు రోజులు ఆఫ్ పద్ధతిలో వారాబందీ అమలు చేయనున్నట్టు అధికారులు వెల్లడించారు.

సాగర్ జలాశయంలో ప్రస్తుతం 550 అడుగుల నీటి మట్టంలో 209.77 టీఎంసీల నీరుంది. కుడిగట్టు జలవిద్యుత్ కేంద్రం ద్వారా 530 అడుగుల వద్ద 168.14 టీఎంసీలకుపైగా నిల్వ ఉన్న నీటిని వినియోగించుకోవచ్చు. దీని ప్రకారం ప్రస్తుతం 40 టీఎంసీల వరకు సాగు, తాగునీటి అవసరాలకు వినియోగించుకునేందుకు అవకాశం ఉంది. ఈ నీటిని పల్నాడు, బాపట్ల, ప్రకాశం, గుంటూరు జిల్లాలు వినియోగించుకోవాల్సి ఉంది. కుడి కాల్ల రెగ్యులేటర్ ద్వారా 132 టీఎంసీలకు పైగా ఉన్న నీటిని వినియోగించుకునే అవకాశం ఉంది. ఈ లెక్కన చూసినా 36 టీఎంసీల నీటిని వాడుకునే పరిస్థితి ఉంది. ఇందుకు తెలంగాణ కూడా అంగీకరించాల్సి ఉంది. సాగర్ జలాశయానికి ఎగువ నుంచి 8 వేల క్యూసెక్కులు వస్తుండగా దిగువకు 28 వేల క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. కుడి కాల్వ పరిధిలో వివిధ మేజర్లు, బ్రాంచీలకు 10 వేల క్యూసెక్కుల వరకు వినియోగిస్తున్నారు.

కుడికాల్వ పరిధిలో వరి, మిర్చి, అపరాల సాగు అధికంగా ఉంది. మిర్చికి మరో తడులు అవసరం ఉంది. ఏప్రిల్ వరకు రెండు తడులు మిర్చికి ఇవ్వాల్సి ఉన్నందున నీటిని పొదుపుగా వినియోగించుకునేందుకు

2లో

నెల రోజుల్లో వాటర్ గ్రిడ్ పనుల ప్రారంభం

2లో

రోడ్డుపై బైటాయించిన మహిళలు

నీటి కోసం రోడ్డుపై భేటీ

- రత్నగిరి వాసులు ఆందోళన
- తాగునీరు, మౌలిక సదుపాయాల కోసం ఐదుగంటపాటు రాస్తోరోకో

ప్రజాశక్తి-గుంటూరు

తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాల సమస్యలపై నగరంలోని 40వ డివిజన్, పలకలూరు రోడ్డులోని రత్నగిరి కాలనీ ప్రజలు మంగళవారం ఆందోళనకు దిగారు. ప్రధానంగా పది రోజుల నుండి తాగునీరు ఇవ్వకపోవటంతో పలకలూరు మెయిన్ రోడ్డుపై సుమారు ఐదు గంటలపాటు రాస్తారోకో చేపట్టగా స్థానికులు పెద్దఎత్తున పాల్గొన్నారు. వాహనాలకు రాళ్లు అడ్డుపెట్టి రోడ్డుపై బైటాయించడంతో ట్రాఫిక్ భారీగా నిలిచిపోయింది. ఉదయం 8 గంటల నుండి

2లో

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

మెయిన్‌లో

మేకల గొందిని పరిశీలిస్తున్న అధికారులు

నెల రోజుల్లో వాటర్ గ్రిడ్ పనుల ప్రారంభం

ఆర్‌డబ్ల్యూఎస్ ఇఇ సురేష్

ప్రజాశక్తి - విజయపురిసౌత్

నాగార్జున సాగర్ జలాశయం, విజయపురిసౌత్ పరిధిలోని మేకల గొంది ప్రాంతం నుంచి రూ.1200 కోట్లతో తాగునీటి ప్రాజెక్టు (వాటర్ గ్రిడ్)కు సర్వే చేపట్టామని ఆర్‌డబ్ల్యూఎస్ ఇఇ ఆర్‌ఎస్‌ఆర్ సురేష్ తెలిపారు. మేకల గొంది ప్రాంతాన్ని అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించిన ఆయన మాట్లాడుతూ మాచర్ల, గురజాల, వినుకొండ, నరసరావుపేట, సత్తెనపల్లి, పెదకూరపాడు ప్రాంతాలకు తాగు నీటి అవసరాలను తీర్చేందుకు నాబార్డు, జల్‌జీవన్ మిషన్ పథకాల ద్వారా నిర్మాణం చేపట్టనున్నట్లు చెప్పారు. ఇప్పటికే టెండర్ ప్రక్రియ పూర్తయిందని, రాఘవ కన్‌స్ట్రక్షన్స్ ఈ పనులను దక్కించుకుందని తెలిపారు. సర్వే పనులు మరో 10-15 రోజుల్లో పూర్తవుతాయని, నెల రోజుల్లో వాటర్ గ్రిడ్ పనులు మొదలవుతాయని తెలిపారు. పరిశీలనలో ఆర్‌డబ్ల్యూఎస్ డిఇ గోపాల్, పిడుగురాళ్ల, వినుకొండ, నరసరావుపేట డిఇలు అలెక్స్, రాజు, ఏడుకొండలు, ఎఇ బాబూమియా, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ప్రాంగణ ఎంపిక

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక ప్రభుత్వ మహిళా కళాశాలలోని జవహర్ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో డిక్సాన్ ఇండియా ఎలక్ట్రిక్ ప్రైవేట్ లిమిటెడ్, రేణిగుంట కంపెనీకి ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. వివిధ కళాశాలల నుండి 374 మంది విద్యార్థులు పాల్గొనగా కంపెనీ ప్రతినిధులు 287 మందిని ఎంపిక చేశారు. ఈ ప్రాంగణ ఎంపికల్లో కంపెనీ ప్రతినిధులు దొరబాబు, జెకెసి సమన్వయకర్త కె.అపర్ణా సీతారామ్, జెకెసి మెంటార్స్ యూనిస్ ఖాన్, అపర్ణాశ్రీనివాసరావు పాల్గొన్నారు. ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ డాక్టర్ జ్యోత్స్న కుమారి అభినందించారు.

అర్హత ఉన్నవారికి ప్రొబేషన్ డిక్లేర్ చేయాలి : ఎపిజిఇఎ

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు జిల్లాలో రెండో నోటిఫికేషన్ ద్వారా నియమితులై, అన్ని అర్హతలూ ఉన్న గ్రామ, వార్డు సచివాలయల ఉద్యోగులకు, వీఆర్‌ఏ నుండి విఆర్వోఓగా పదోన్నతి పొంది అన్ని అర్హతలు కలిగిన సుమారు 450 మందికి పైగా గ్రేడ్ 2 విఆర్‌ఓలను తక్షణమే ప్రొబేషన్ డిక్లేర్ చేసి పేస్కేల్ వర్తింపజేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు సయ్యద్ చాంద్ బాషా కోరారు. ఈ మేరకు మంగళవారం జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖర్‌రావుకు ఎపిజిఇఎ నాయకులు వినతిపత్రం అందచేశారు. నగర శాఖ అధ్యక్షులు వై.నాగేశ్వరరావు, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి కరిముల్లా, నాయకులు భరత్‌కుమార్, సాహెబ్, రాజేంద్ర పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి- మంగళగిరి: విజయవాడ నుండి గుంటూరు వైపు వెళ్తున్న కారు మంగళగిరి ఫ్లైఓవర్ సమీపంలో ఆటోను, రెండు ద్విచక్ర వాహనాలను ఢీకొట్టిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. కారు అతివేగమే ఈ ప్రమాదాన్ని కారణమని పోలీసులు తెలిపారు. గాయపడిన వారిని ఎన్నారై ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

రైతులతో మాట్లాడుతున్న సిఎం జగన్‌మోహన్‌రెడ్డి

సిఎం సభకు హాజరైన అశేష జనసందోహం

తెనాలికి సిఎం వరాలు

(మొదటి పేజీ తరువాయి)

పథకం కింద 1,20,689 మంది రైతులకు రూ.623.53కోట్లు, వైఎస్సార్ ఉచిత పంటల బీమా కింద 1,13,838 మంది రైతులకు రూ.107.12 కోట్లు, వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాల కింద 50922 మంది రైతులకు రూ.10.27 కోట్లు, పంట నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీగా 62,119 మంది రైతులకు రూ.62.69 కోట్లు, వైఎస్సార్ యంత్ర సేవ, రాయితీల పేరిట 3.9లక్షల మంది రైతులకు రూ.22,150కోట్లు ప్రభుత్వం అందించిందన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధనరెడ్డి మాట్లాడుతూ రైతు భరోసా కింద ఇప్పటి వరకు రూ.2762 కోట్లు, ఇన్‌పుట్ సబ్సిడీ కింద రూ.1912 కోట్లు అందిచినట్లు చెప్పారు. ఇవేమీ ప్రతిపక్ష టిడిపికి కనిపించటం లేదన్నారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే కరువు తాండవిస్తుందని, జగన్‌ను మళ్లీ ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఎమ్మెల్యే శివకుమార్ మాట్లాడుతూ 2014లో ఎన్నికల ప్రచారంతో తెనాలి వచ్చిన జగన్.. ఎన్నికల కోడ్ కారణంగా ప్రసంగించలేకపోవటంతో 18 వేల ఓట్ల తేడాతో ఓడిపోయానన్నారు. అయితే 2019 ఎన్నికల్లో జగన్ ప్రచారానికి రావడతో 19వేల పైచిలుకు మెజారిటీతో గెలిచానన్నారు. టిడిపి మోసం చేసినా వైసిపిలో తనకు ప్రాధాన్యమిచ్చారని అన్నారు. గత ప్రభుత్వాలు తెనాలి నియోజకవర్గంలో 13,750 గృహాలను నిర్మిస్తే, వైసిపి అధికారంలోకి వచ్చాక 26 వేల మందికి నివేశన స్థలాలు పంపిణీ చేసి, గృహనిర్మాణాలు చేపట్టామన్నారు. ఎన్నడూ లేని విధంగా పురపాలక సంఘానికి ముస్లిమ్ మహిళను చైర్‌పర్సన్‌ను చేశామన్నారు. సభ ప్రారంభానికి ముందు చిన్నారులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టు కున్నాయి. సభలో మంత్రులు మేరుగ నాగార్జున, అంబటి రాంబాబు, రాజ్యసభ సభ్యులు ఆళ్ల ఆయోధ్య రామిరెడ్డి, మోపిదేవి వెంకటరమణరావు, ఎమ్మెల్సీలు తలశిల రఘురాం, డొక్కా మాణిక్యవరప్రసాద్, లేళ్ళ అప్పిరెడ్డి, మర్రి రాజశేఖర్,జె. కృష్ణమూర్తి, పి.సునీత, ఎమ్మెల్యేలు మేకతోటి సుచరిత, పిన్నెల్లి రాకృష్ణారెడ్డి, గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మహ్మద్ ముస్తఫా, కోన రఘుపతి, కిలార వెంకటరోశయ్య, ఆప్కో చైర్మన్ మురుగుడు హను మంతరావు, వ్యవసాయశాఖ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ గోపాలకృష్ణ ద్వివేది, జాయింట్ కలెక్టర్ పి.రాజకుమారి, రూరల్ ఎస్పీ ఆరిఫ్ హఫీజ్, సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణశర్మ,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం.శివరామిరెడ్డి, డీఎస్పీ కె.స్రవంతిరాయ్ పాల్గొన్నారు.

స్థానిక నేతల సత్కారం

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఎమ్మెల్యే శివకుమార్‌తో కలిసి స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు సత్కరించారు. సభ ప్రారంభానికి ముందు రైతులతో కలిసి సిఎం జగన్, వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధనరెడ్డి దిగిన ఫొటో ఫ్రేమ్‌ను అందించారు. నాగలి, షీల్డులను బహూకరించి, గజమాలతో సత్కరించారు. మార్కెట్ యార్డ్ చైర్‌పర్సన్ అవుతు సీత, కార్యదర్శి జెవి సుబ్బారావు, ఎంపిపి చెన్నుబోయిన శ్రీనివాసరావు, జెడ్‌పిటిసి పి.ఉమాప్రణతి, తహశీల్దార్ కె.రవిబాబు, ఎంపిడిఒ ఎల్.విజయలక్ష్మణ్ పాల్గొన్నారు.

ప్రజల సహనానికి పరీక్ష

ముఖ్యమంత్రి సభకు హాజరైన ప్రజల ఓపికను పోలీసులు, అధికారులు పరీక్షించారు. సభ ముగిసిన వెంటనే సిఎం బస్సులో హెలిప్యాడ్‌కు వెళ్లిపోయారు. ముందుగా ప్రకటించిన ప్రకారం కేవలం అక్కడ 20 నిమిషాలు మాత్రమే ప్రజాప్రతినిధులతో మాట్లాడాల్సి ఉంది. అయితే అక్కడ దాదాపు 40 నిమిషాల పాటు స్థానిక నాయకులతో సిఎం మాట్లాడారు. సభ ముగిసింది కదా అని యార్డ్ నుంచి ప్రజలు బయటకు వస్తున్న తరుణంలో సిఎం హెలికాప్టర్ వెళ్లేంతవరకు ఆగాల్సిందే అంటూ పోలీసులు అధికారులు మార్కెట్ యార్డ్ ప్రధాన గేట్లను మూసివేశారు. ఉదయం 8 గంటలకే సభాస్థలికి చేరుకున్న ప్రజలు ఓపిక పట్టలేక గోడలు దూకి మరీ రోడ్డెక్కారు. ఇతర గ్రామాల నుంచి సభకు వచ్చిన వాహనాలు హెలిప్యాడ్ ఉన్న సుల్తానాబాద్ వైపు వెళ్లాల్సిన నేపథ్యంలో అధికారులు నియంత్రించారు. ఒకవైపు ఎండ మరోవైపు భోజనానికి సమయం మించి పోవడంతో ప్రజలు గోడల దూకి వెళ్లాల్సి వచ్చింది.

త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌లో జనసేన నాయకులు

గోడలు దూకి వెళుతున్న జనం

ముందస్తు అరెస్టులు

సిఎం పర్యటన నేపథ్యంలో పలువుర్ని పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. టిడిపి పట్టణ తెలుగు యువత అధ్యక్షులు రావి సూర్యకిరణ్ తేజను త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. విషయం బయటకు పొక్కటంతో అతనితో పాటు మరికొంత మందిని కొల్లిపర పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆ పార్టీ నాయకులు శాఖమూరి నారాయణప్రసాద్, దుగ్గిరాల యార్డు మాజీ చైర్మన్ వంగా సాంబిరెడ్డి, జెట్టి రేణుకతో పాటు పలువురు నాయకులు కొల్లిపర పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. సిఎం సభా కార్యక్రమం ముగిసిన తదుపరి వారిని పోలీసులు పంపించేశారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) రాష్ట్ర నాయకులు ఉన్నం ధర్మారావను పోలీసులు ఇంటికే పరిమితం చేశారు. జనసేన నాయకులు టి.వెంకటరమణరావు, బి.రవికాంత్, పి.మురళీకృష్ణ, జాకీర్‌ను త్రీటౌన్ స్టేషన్‌కు తరలించారు. దీన్ని ఆ పార్టీ పిఎసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ ఖండించారు. సిఎం పర్యటన సందర్భంగా పట్టణంలో కర్ఫ్యూ వాతావరణాన్ని సృష్టించింది చాలక అరెస్టులు ఎందుకన్నారు. సభలో సిఎం ప్రసంగంపై మనోహర్ స్పందిస్తూ దేశంలోనే ధనిక సిఎంగా ఉన్న జగన్ క్లాస్ వార్ అంటం హాస్యాస్పదమన్నారు. జనం సొమ్ము జగన్ హెలికాప్టర్ ప్రయాణాలకేనని, తాడేపల్లి నుంచి కేవలం 28 కిలోమీటర్ల దూరంలో ఉన్న తెనాలికి హెలికాప్టర్ ప్రయాణం ఏమిటని ప్రశ్నించారు.

నీటి కోసం రోడ్డుపై భేటీ

(మొదటి పేజీ తరువాయి)

సమారు ఐదు గంటపాటు ఆందోళన కొనసాగింది. సమాచారం తెలుసుకున్న కార్పొరేషన్ అధికారుల, పోలీసులు మధ్యాహ్నం అక్కడికి చేరుకున్నారు. ఆందోళనకారులకు సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. ట్యాంకర్ల ద్వారా నీటిని తెప్పించి పట్టుకోవాలని కోరారు. వందల కుటుంబాలుంటున్న ఈ ప్రాంతానికి ట్యాంకర్ల ద్వారా ఇచ్చే నీరు ఎలా సరిపోతుందని, కుళాయిలకు నీరు ఎందుకు ఇవ్వట్లేదని ప్రశ్నించారు. పలకలూరు మెయిన్‌రోడ్డు జాప్యం వల్ల, వాహనాల రాకపోకలు సాగిస్తున్నప్పుడు దుమ్మురేగి, తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నామని, రకరకాల అనారోగ్య సమస్యలు వస్తున్నాయని చెప్పారు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు ఇబ్బంది పడుతున్నారన్నారు. రాత్రిపూట వీధి దీపాలు వెలగట్లేదని, చోరీలు జరుగుతున్నాయన్నారు. ఇళ్ల ఎదురుగా నిలిపిన బైక్‌లు కూడా పోతున్నాయని వాపోయారు. తాగునీటిని కుళాయిలద్వారా ఇస్తామని, వీధి దిపాలకు మరమ్మతులు చేయిస్తామని, రోడ్డుపై దుమ్మలేకుండా నీరు చల్లిస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

ఆందోళన చేస్తున్న మహిళలు

చేనేత రంగం రక్షణ కోసం ధర్నా

(మొదటి పేజీ తరువాయి)

పెరిగాయని వివరించారు. అప్పులకు వడ్డీ చెల్లించలేక సహకార సంఘాలు దివాళ తీస్తున్నాయని, ఇది కార్మికులకు తీవ్ర నష్టమని చెప్పారు. ఈ నేపథ్యంలో చేనేత రంగానికి కేటాయించి 11 రకాల రిజర్వేషన్లు అమలు చేయాలని, కార్మికులకు మగ్గం షెడ్డుతో కూడిన ఇంటిని ప్రభుత్వమే నిర్మించి ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. చేనేత కార్మికులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ ఇవ్వాలని, జగన్ మోహన్‌రెడ్డి హామీ ప్రకారం 45 ఏళ్లకు పింఛను అందించాలని కోరారు. ఈ అంశాలపై సచివాలయ అధికారులకు వినతిపత్రం ఇచ్చారు. ధర్నాలో నాయకులు జి.సుసలోవ్, పి.ప్రభాకర్, జి.ఏసురత్నం, బి.పానకాలు, జి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కార్యకర్తలకు 'భరోసా'

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యనాయకులు, అధికారులను కలిశారు. తరువాత తిరిగి వెళ్లే సమయంలో కార్యకర్తలను కలిసి కొద్దిసేపు మాట్లాడారు. ఇదే రీతిలో తెనాలిలో కూడా సిఎం కలుస్తారనే సమాచారంతో 120 మందిని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ తీసుకువచ్చారు. మధ్యాహ్నం 1 గంటకు ఇంటికి చేరాల్సిన జగన్ 2.20 గంటల వరకు తెనాలిలో హెలిప్యాడ్ వద్దనే ఉండి నాయకులతో మాట్లాడి వారి నుంచి వినతులు స్వీకరించారు. అనంతరం వాటికి కలెక్టర్‌కు ఇచ్చి పరిష్కరించాలని ఆదేశించారు. కొన్నింటిని తన కార్యదర్శి ధనుంజయ్‌రెడ్డికి అప్పగించారు.

9 కుటుంబాలకు సిఎం చేయూత

తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ శస్త్ర చికిత్సలకు సొమ్ములేక అల్లాడుతున్న 9 కుటుంబాలకు చెందని వారు సిఎం సహాయం కోసం వచ్చారు. వీరిని సిఎం కలిశారు. సిఎం సహాయనిధి నుంచి నిధులు అందచేసేందుకు పూర్తి వివరాలు పంపాలని జిల్లా కలెక్టర్ వేణుగోపాలరెడ్డిని ఆదేశించారు. ఒక్కొక్కరు ఒక్కో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నారు. శస్త్ర చికిత్సలకు రూ.10 లక్షల నుంచి రూ.25 లక్షల వరకు ఖర్చు అవుతుందని బాధితులు సిఎంకు విన్నవించారు. వీరికి తగిన సాయం చేస్తామని భరోసా ఇచ్చారు.

సజీల, ఫాతిమాను కలిసి పనిచేయండి

గుంటూరు తూర్పు ఎమ్మెల్యే ముస్తాఫా కుమార్తె నూరి ఫాతిమా, డిప్యూటీ మేయర్ సజీలాతో జగన్ హెలీప్యాడ్ వద్ద మాట్లాడారు. నియోజకవర్గంలో ఇద్దరూ కలిసి పర్యటించాలని వేర్వేరుగా ఉండవద్దని సూచించారు.

సాగర్ ఆయకట్టులో ఆంక్షలు

(మొదటి పేజీ తరువాయి)

వారాబందీ అమలు చేస్తున్నట్టు అధికారులు తెలిపారు. ఎండలు పెరుగుతున్నందున పైర్లకు నీటి అవసరాలు పెరిగాయి. ప్రధానంగా పల్నాడు జిల్లాలో రబీలో 50 వేల ఎకరాల్లో వరి సాగైంది. 31 వేల ఎకరాల్లో మొక్కజొన్న, 20 వేల ఎకరాల్లో శనగ తదితర పంటలు సాగు చేశారు. గుంటూరు, పల్నాడు జిల్లాల్లో లక్షన్నర ఎకరాల్లో మిర్చికి నీరు అవసరం ఉంది. ఈ పంటలను కాపాడాలంటే నీటి అవసరం చాలా ముఖ్యం. మిర్చి మొదటి కోత పూర్తికాగా ఇంకా రెండు కోతలు కోయాల్సి ఉంది. పొట్ట దశలో ఉన్న వరికీ నీరు అవసరమని రైతులంటున్నారు.

రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు దుర్మరణం

ప్రజాశక్తి-నకరికల్లు: అతివేగంతో వస్తున్న కారు యువ కుడిని ఢీ కొట్టడంతో అతను అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం నకరికల్లుకు చెం దిన మోర శ్రీనివాస్‌రెడ్డి, అనం తలక్ష్మిలు వ్యవసాయం చేసుకుని జీవిస్తుంటారు. అనంత లక్ష్మి, గేదెలకు గడ్డి కోసుకు వచ్చేం దుకని చేనుకు వెళ్ళింది. చెక్క బల్ల రిక్షాపై గడ్డి తీసుకువచ్చే క్రమంలో రోడ్డు పక్కన ఉన్న రిక్షాపై కొడుకు మోర నాగార్జునరెడ్డి (15) కూర్చుని ఉండగా కారు ఢీకొట్టింది. ఈ ఘట నలో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమి త్తం నరసరావుపేట ఏరియా వైద్య శాలకు తరలించారు. తల్లి అనంతలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు.

నకరికల్లులో రోడ్డు ప్రమాదం..

చెట్టును కారు ఢీ కొట్టి ఒకరు మృతి

ప్రజాశక్తి - రాజుపాలెం

చెట్టును కారు ఢీకొట్ట డంతో ఒకరు మృతి చెందిన ఘటన మండలం లోని అనుపాలెం వద్ద జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం గుంటూరురూరల్ నల్లపాడుకు చెందిన చంద్రగిరి సాంబశివ రావు పని నిమిత్తం తుమ్మల చెరువుకు కారు లో వెళుతుండగా అనుపాలెం దాటినా తరువాత మూల మలుపు వద్ద మర్రి చెట్టును ఢీకొని అక్కడిక్కడే మృతి చెందాడు. సాంబశివరావుకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు రాజుపాలెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోస్టుమార్టం కోసం మృత దేహాన్ని ఏరియా ఆసుపత్రికి తరలించారు.

మిర్చి నిల్వలు

		బ్యాగులు
మిర్చి దిగుమతి	:	1,15,935
మిర్చి ఎగుమతి	:	1,12,869
మిర్చి నిల్వ	:	90,677

మిర్చి ధరలు

	రూపాయలలో
334	8,500 - 22,000
నెం.5	9,000 - 21,000
273	15,500 - 20,500
341	9,000 - 22,000
4884	10,500 - 20,500
సూపర్ 10	16,500 - 21,200
నాన్ ఎసి	
తేజ	9,000 - 22,500
బడిగి	9,500 - 26,000
దేవనూరు డీలక్స్	10,500 - 22,000
తాలుకాయలు	4,500 - 13,000

కాజా టోల్ ప్లాజాకు వినియోగదారుల కమిషన్ వడ్డింపు

ప్రజాశక్తి-గుంటూరు లీగల్

టోల్ ప్లాజా ద్వారా రాకపోకలు సాగించటానికి నెలవారీ మొత్తాన్నిముందస్తుగానే చెల్లించినప్పటికీ అదనంగా ఖాతా నుండి తీసుకున్న నగదును బాధితురాలికి తిరిగి జమ చేయనందున కాజా టోల్‌ప్లాజా వారికి వినియోగదారుల కమిషన్ రూ.55,820 చెల్లించాలని తీర్పునిచ్చింది. స్థానిక చంద్రమౌళి నగర్‌లోని ఒక అపార్ట్ మెంట్‌లో నివాసం ఉంటున్న కె.శివ కుమారికి మారుతీ రిడ్జ్ కారు ఉంది. ఆ కారుకు టోల్‌ప్లాజాకు లోకల్ లిమిట్స్ కింద నెలవారీ రూ.150 చెల్లించి వెహికిల్ పాస్ తీసుకున్నారు. దానికిగాను ప్రతినెలా రూ.150 చొప్పున టోల్‌ప్లాజాకు జమయ్యేలా తమ ఐసిఐసిఐ బ్యాంకు ఖాతాలో కొంత నగదును జమ చేశారు. సంవత్సరానికి ఒకసారి నివాస ధ్రువీకరణ పత్రాలు సమర్పించాల్సి ఉంటుంది. 2020 జులై 31న ధ్రువీకరణ పత్రాలు టోల్‌ప్లాజా వారికి సమర్పించారు. కానీ ఆమె కారుకు నెలవారీ పాస్ నుండి కాకుండా, జనరల్ ఛార్జీల కింద రూ.2820లు కట్ అయ్యాయి. ఈ విషయాన్ని టోల్‌ప్లాజా వారి దృష్టికి, బ్యాంకు వారి దృష్టికి తీసుకెళ్లింది. జరిగిన పొరపాటును సరిచేసి, తనకు అదనంగా కట్ అయిన డబ్బులను తిరిగి తన ఖాతాకు జమ చేయాలని కోరింది. ఆ విధంగా అనేక సార్లు ఈమెయిల్ ద్వారా అడిగింది. కానీ వారు ఏమీ సమాధానం చెప్పకపోవటంతో శివకుమారి గుంటూరు జిల్లా వినియోగదారుల కమిషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇరువురి వాదనలు విన్న కమిషన్ అధ్యక్షురాలు తాటికొండ సునీత, కమిషన్ సభ్యులు కె.విజయలక్ష్మి, జి.పునాన్రెడ్డి మంగళవారం తీర్పు వెలువరిస్తూ ఫిర్యాదు దారు శివకుమారికి రూ.2820, నష్టపరిహారం కింద రూ.50 వేలు, ఫిర్యాదు ఖర్చుల కింద రూ.3 వేలు మొత్తం రూ.55,820 ఆరు నెలల్లో చెల్లించాలని టోల్‌ప్లాజా వారిని ఆదేశించారు. నిర్దేశిత గడువులోగా చెలించకపోతే 9 శాతం వడ్డీతో చెల్లించాల్సి ఉంటుందని తీర్పులో పేర్కొన్నారు. ఫిర్యాదుదారు తరపున న్యాయవాది కట్టా హరినాధరాజు వాదించారు.

గంజాయి విక్రేతలు అరెస్టు

750 గ్రాముల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి-నకరికల్లు

గంజాయి అమ్ముతున్న ముగ్గురుని మంగళవారం అదుపులోకి తీసుకున్నట్లు సత్తెనపల్లి రూరల్ సిఐ ఆర్.ఉమేష్ తెలిపారు. మండలంలోని చాగల్లుకు చెందిన బాల సైదా, రాజుపాలెం మండలం చౌట పాపాయపాలెంకు చెందిన, సాధిం పాటి శ్రీనివాసరావు, దుర్గి మండలం అడిగొప్పులకు చెందిన సంకురాత్రి, రామాంజమ్మ లను అదుపు లోకి తీసుకొని వారి వద్ద నుండి 750 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ముగ్గురిపై కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు హాజరు పరిచినట్లు తెలిపారు. ఈ కేసులో మరొక వ్యక్తిని అదుపులోకి తీసు కోవాలన్నారు.

అదనపు కట్నం కోసం వేధింపులు

నాదెండ్ల పోలీస్‌స్టేషన్‌లో బాధితురాలి ఫిర్యాదు

ప్రజాశక్తి-నాదెండ్ల

అదనపు కట్నం కోసం భార్యను తన కుటుంబ సభ్యులతో కలిసి భర్త వేధిస్తున్న సంఘటన మండలంలోని తూబాడులో జరిగింది. గ్రామానికి చెందిన షేక్ మైమున్ కు ఏడాది క్రితం పిడుగురాళ్ల కు చెందిన యువకుడు షేక్ అబూబకర్‌తో వివాహమైంది. అప్పటినుండి వారి కుటుంబ సభ్యులు ఆమెను అదనపు కట్నం కావాలంటూ తరచుగా వేధిస్తున్నారు. మానసికంగా,శారీరకంగా తనను వేధింపుల పాలు చేస్తున్నారంటూ నాదెళ్ల పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ఆమె ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై మేరకు నాదెండ్ల ఎస్సై ఆవుల భాస్కర్ కేసు నమో చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పాస్‌పోర్టు పోయినది

పల్నాడు జిల్లా, ఈపూరు మండలం, అంగలూరు గ్రామానికి చెందిన బోడెపూడి అవినాష్ S/o బోడెపూడి ఆదినారాయణ హైదరాబాదు నుండి వినుకొండకు వస్తుండగా పాస్ పోర్టు పోయినది. ఎవరికైనా దొరికిన యెడల క్రింద తెలిపిన మొబైల్ నెంబర్ లకు సమాచారం అందించగలరు.
9346234092, 9491668520

మహారాజశ్రీ అదనపు సీనియర్ సివిల్‌జడ్జి నరసరావుపేట వారి కోర్టులో
ఓ.ఎస్.నెం. 408/2017

బిట్వీన్ :
బొగ్గవరపు చెంచుపున్నయ్య వగైరా ... ప్లయింటిఫ్స్
వర్సెస్
చంద్రా వెంకటసుబ్బమ్మ వగైరాలు ... డిఫెండెంట్స్

నోటీసు

టు
(డి 23) : వల్లూరి లక్ష్మీ ప్రసన్న, భర్త : ఇ.వి. శరత్‌బాబు, హౌస్ నెం. సి/1316, సి క్యాంప్, మునిసిపల్ వాటర్ ట్యాంక్ ఎదురు, కర్నూలు-518001.
(డి 24) : కాపు సరస్వతి, భర్త : సాంబశివరావు, డోర్ నెం. 4-29, పండరీపురం, చిలకలూరిపేట టౌన్ మరియు మండలం, పల్నాడుజిల్లా.
(డి 26) : పావులూరి రమేష్, తండ్రి : సుబ్బారావు, జాలాది గ్రామం మరియు పోస్టు, యడ్లపాడు మండలం, పల్నాడుజిల్లా.

పై నెంబరు గల దావాలో మీకు శ్రీ కోర్టువారు పేపరు నోటీసు నిమిత్తమై ఆర్డరు వేసియున్నారు. సదరు దావా మీకు నోటీసు నిమిత్తమై ది. 06-03-2023వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు తేదీన మీరు స్వయంగా గానీ, ప్లీడరుగారి ద్వారా కాని ఉదయం 10 గంటలకు హాజరై మీ వాదన ఏమైనా వున్న యెడల శ్రీ కోర్టువారి ఎదుట తెలియ జేసుకొనగలరు. అలా చేయని యెడల సదరు కేసును మీ పరోక్షమున శ్రీ కోర్టువారు తీర్మానించగలరని ఇందుమూలముగా తెలియజేయటమైనది.

వాయిదా : 06-03-2023
స్థలం:చిలకలూరిపేట
తేది: 28-02-2023

ఇట్లు
ఎస్.సుధాకరరెడ్డి,
అడ్వకేట్,
శివాలయం ఎదురు, చౌత్రా సెంటర్,
చిలకలూరిపేట. సెల్ : 9490897827.

నోటీసు నిమిత్తం

మహారాజశ్రీ నరసరావుపేట అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.పి. నెం.16/2023

బిట్వీన్
జమ్ముల ప్రభాకరరావు, తండ్రి లేటు వీరయ్య, డోర్. నెం.3-40-8/1, 1వ లైను, ఎన్.జి.వో. కాలనీ, నరసరావుపేట .... పిటీషనర్
వర్సెస్

01.మల్లాది నాగేశ్వరరావు, తండ్రి లక్ష్మయ్య, డోర్.నెం.రామిశెట్టి అపార్ట్‌మెంట్, రావిపాడు రోడ్, నరసరావుపేట - 522601, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్, 02. యెల్లినేడి రాఘువ, తండ్రి రామారావు, శ్యామల నగర్, గుంటూరు, 03. చందు బాబురావు, తండ్రి రామకృష్ణారావు, ప్లాట్ నెం. 401, జి.పి.పెరల్ అపార్ట్‌మెంట్, 2వలైను, వికాస్‌నగర్, గుంటూరు. 04. లింగాల వెంకటస్వామి, తండ్రి లేటు హనుమంతరావు, శ్రీ లక్ష్మీశ్రీనివాస టూ వీలర్స్ స్పేర్స్, అరండల్‌పేట, నరసరావుపేట, పల్నాడు జిల్లా, 05. గంగి నాగశివరావు, తండ్రి నరసింహారావు, బరంపేట, నరసరావుపేట , పల్నాడు జిల్లా. 06. బండ్ల ప్రకాశరావు, కాకతీయనగర్, నరసరావుపేట, పల్నాడు జిల్లా. 07. ధూళిపాళ్ళ వెంకట్రామయ్య, చైతన్యపురి కాలని, కొరిటపాడు, గుంటూరు, గుంటూరు జిల్లా, 08 మైనేని వెంకటరామయ్య, లగడపాడు, పెదకూరపాడు మం., గుంటూరు జిల్లా. 09. కడప శ్రీనివాసరావు, చెన్నాయపాలెం, మాచవరం (మం), గుంటూరు జిల్లా. 10. మాదినేని పుల్లయ్య, విజయసాయి అపార్ట్‌మెంట్, ప్రకాష్‌నగర్, నరసరావుపేట, పల్నాడు జిల్లా, 11. మాదినేని సుజాత, తండ్రి పుల్లయ్య, విజయసాయి అపార్ట్‌మెంట్, ప్రకాష్‌నగర్, నరసరావుపేట , పల్నాడు జిల్లా. 12. ఉప్పుటూరి వెంకటేశ్వర్లు, తండ్రి కోటయ్య, వీరవల్లి టవర్స్, రావిపాడు రోడ్, నరసరావుపేట పల్నాడు జిల్లా. 13. పెదవల్లి రత్న కుమారి, భర్త శ్రీనివాస ప్రసన్న, సుందర్ నగర్, ఆంజనేయస్వామి గుడి వద్ద, ఒంగోలు, ఒంగోలు జిల్లా. 14. తూబాటి వెంకట హనుమంతరావు, తండ్రి బాపయ్య, అశోక్‌నగర్, గుంటూరు, గుంటూరు జిల్లా. 15. బత్తుల కోటేశ్వరరావు, ఇరుకుపాలెం పోస్ట్, సత్తెనపల్లి మం., పల్నాడు జిల్లా. 16. బత్తుల పార్వతి, భర్త కోటేశ్వరరావు, ఇరుకుపాలెం పోస్ట్, సత్తెనపల్లి మం., పల్నాడు జిల్లా. 17. కొండవీటి సీతారావమ్మ, భర్త శౌరయ్య, కేరాఫ్ బత్తుల కోటేశ్వరరావు, ఇరుకుపాలెం పోస్ట్, సత్తెనపల్లి మం., పల్నాడు జిల్లా., 18. ఎన్.లక్ష్మి, భర్త శ్రీనివాసరావు, కేరాఫ్ బత్తుల కోటేశ్వరరావు, ఇరుకుపాలెం పోస్ట్, సత్తెనపల్లి మం., పల్నాడు జిల్లా., 19. తిరువీధుల వెంకటేశ్వర్లు, తండ్రి వీరయ్య, కుంకలగుంట, నెకరికల్లు మం., పల్నాడు జిల్లా. 20. జమ్ముల సౌజన్య, తండ్రి రామారావు, పతేపురం (వి), కొప్పరం పోస్ట్, సంతమాగులూరు (మం), 21. మడక నరసింహారావు, తండ్రి లక్ష్మయ్య, కేరాఫ్ ఎం.ఎస్.ఆర్ టైలర్స్, ఎస్.కె.ఆర్.బి.ఆర్. మున్సిపల్ కాంప్లెక్స్, రైల్వేస్టేషన్‌రోడ్, నరసరావుపేట, పల్నాడు జిల్లా, 22. కనుమూరి మోహన్‌రావు, తండ్రి కోటయ్య, ఎన్.జి.వో కాలని, ఫస్ట్‌లైన్, నరసరావుపేట, పల్నాడు జిల్లా, 23. సూరపునేని పద్మావతి, కేరాఫ్ కనుమూరి మోహన్‌రావు, ఎన్.జి.ఓ కాలని, ఫస్ట్‌లైన్, నరసరావుపేట, పల్నాడు జిల్లా., 24. కనుమూరి వెంకటేశ్వర్లు, తండ్రి కోటయ్య, ఎన్.జి.ఓ కాలని, 7వ లైన్, నరసరావుపేట, పల్నాడు జిల్లా., 25. నలబోతు వి.ఎస్.రమా కాంతరావు, తండ్రి కృష్ణమూర్తి, ఎన్.జి.ఓ కాలని, 2వ లైన్, నరసరావుపేట, పల్నాడు జిల్లా., 26. పిన్నింటి వీర బ్రహ్మం, పెదచెరువు, 8వ లైను, నరసరావుపేట, పల్నాడు జిల్లా., 27. కట్ట హరిబాబు, తండ్రి క్రిష్ణమూర్తి, నవోదయనగర్, నరసరావుపేట, పల్నాడు జిల్లా, 28. బొట్ల శ్రీరామమూర్తి, తండ్రి కోటేశ్వరరావు, రామిరెడ్డిపేట, రాఘవేంద్రటవర్స్ ఎదురులైను, నరసరావుపేట, పల్నాడు జిల్లా., 29. బత్తుల సురేష్, తండ్రి నరసింహారావు, దేవి మ్యాచింగ్ సెంటర్, మహాత్మగాంధీ క్లాత్‌మార్కెట్, కోట సెంటర్, నరసరావుపేట. పల్నాడు జిల్లా, 30. తేలప్రోలు వెంకటరావు, ఎన్.జి.ఓ కాలని, 5వ లైన్, నరసరావుపేట, పల్నాడు జిల్లా., 31.జమ్ముల విఘ్నేశ్వరరావు, తండ్రి ఆంజనేయులు, ఎన్.జి.ఓ కాలని, వైష్ణవి అపార్ట్‌మెంట, 5వ లైన్, నరసరావుపేట, పల్నాడు జిల్లా., 32. యం.వెంకటేశ్వర్లు, కేరాఫ్ బొబ్బల శివప్రసాదరావు, రామిరెడ్డిపేట, రాఘవేంద్ర టవర్స్ ఎదురు లైను, నరసరావుపేట, పల్నాడు జిల్లా., 33. జాస్తి హైమారావు, ఎన్.జి.వో కాలనీ, 5వ లైను, నరసరావుపేట, పల్నాడు జిల్లా, 34. మామిళ్ళపల్లి హనుమ శైలజ, భర్త సుబ్బారావు, ఎన్.జి.ఓ కాలని, ఫస్ట్‌లైన్, నరసరావుపేట, పల్నాడు జిల్లా., 35. రవి వెంకటేశ్వర్లు, నవోదయనగర్, పాతసమితి ఆఫీసు దగ్గర, నరసరావుపేట, పల్నాడు జిల్లా, 36. నామినేని మస్తాన్‌రావు, రామిరెడ్డిపేట, నరసరావుపేట, పల్నాడు జిల్లా 37. ముండ్రు వెంకటనారాయణ, పెదకంచర్ల (వి), వినుకొండ మం., పల్నాడు జిల్లా. 38. టి.వి.కోటేశ్వరరావు, నవోదయనగర్, రైస్‌మిల్ లైను దగ్గర, నరసరావుపేట, పల్నాడు జిల్లా., 39.వాకంటి క్రిష్ణవేణి, భర్త వెంకటేశ్వరరావు, సాయిరాం టవర్స్, నరసరావుపేట, పల్నాడు జిల్లా, 40. బండారుపల్లి పుష్పలత, భర్త వెంకటరత్నరావు, సాతులూరు (వి), నాదెండ్ల (మం), పల్నాడు జిల్లా., సి.పి.జె., జెసి., జెసి., 41. అయినీడి రమణయ్య, మునగపాడు (వి), ఫిరంగిపురం (మం), పల్నాడు జిల్లా. 42. అయినీడి భానుప్రకాష్, తండ్రి రమణయ్య, మునగపాడు (వి), ఫిరంగిపురం (మం), పల్నాడు జిల్లా. 43. అయినీడి సుమతి, భర్త భాను ప్రకాష్, మునగపాడు, ఫిరంగిపురం మం., పల్నాడు జిల్లా., 44. ఈదర వెంకటేశ్వర్లు, సాతులూరు (వి), నాదెండ్ల (మం), పల్నాడు జిల్లా. 45. తూము లీలా మస్తాన్‌రావు, మహాలక్ష్మినగర్, ఎన్.జి.వో కాలని దగ్గర, నరసరావుపేట, పల్నాడు జిల్లా. 46. అబ్బూరి శ్రీనివాసరావు, పెదవీరయ్య, గుండేపల్లి (వి), ఈపూరు మం., పల్నాడు జిల్లా. 47. కాసరగడ్డ వెంకటేశ్వర్లు, తండ్రి కోటయ్య, గుండేపల్లి (వి), ఈపూరు మం., పల్నాడు జిల్లా. 48. బొబ్బల పెద అంజయ్య, తండ్రి లింగయ్య, పాలపాడు., 49.బొబ్బల రామకృష్ణ, తండ్రి పెద అంజయ్య, సజ్జాపురం (వి), సంతమాగులూరు (మం), బాపట్ల జిల్లా. 50. బండ్లమూడి వీరాంజనేయులు, తండ్రి వీరయ్య, విజయలక్ష్మి మార్బుల్స్ & గ్రానైట్స్, నరసరావుపేట రోడ్, సత్తెనపల్లి పోస్ట్ & మం., పల్నాడు జిల్లా. 51. చుండ్రు వెంకటరావు, వైష్ణవి అపార్ట్‌మెంట్, 5వ లైన్, ఎన్.జి.వో కాలని, నరసరావుపేట (మం), పల్నాడు జిల్లా. 52. అబ్బూరి లక్ష్మీనారాయణ, తండ్రి అంకమ్మ, ఎన్.జి.వో కాలని, 2వ లైను, నరసరావుపేట, పల్నాడు జిల్లా., 53.బిక్కి కోటేశ్వరరావు, తండ్రి వీరయ్య, నవోదయనగర్, నరసరావుపేట, పల్నాడు జిల్లా. 54. పాతూరి సీతారామాంజనేయులు, తండ్రి రామస్వామి, పొనుగుపాడు (వి), ఫిరంగిపురం (మం.), పల్నాడు జిల్లా. , 55. వడ్లమూడి వెంకట కృష్ణ, తండ్రి పట్టాభిరామారావు, వడ్లమూడివారిపాలెం (వి), రొంపిచర్ల మం., పల్నాడు జిల్లా. 56. నడిపినేని శ్రీనివాసరావు, తండ్రి రామకోటయ్య, అల్లూరివారిపాలెం (వి), నరసరావుపేట (మం), పల్నాడు జిల్లా. 57. యల్ల లక్ష్మి భారతీదేవి, భర్త గాలి సుబ్బారావు, బరంపేట, ఇస్కాన్ టెంపుల్ దగ్గర, నరసరావుపేట, పల్నాడు జిల్లా, 58. కూరపాటి వెంకట కోటయ్య, మసీద్ దగ్గర, బరంపేట, నరసరావుపేట, పల్నాడు జిల్లా. 59. పోపూరి సత్యనారాయణ, తండ్రి అయ్యప్ప, రామిరెడ్డిపేట, పాత హెడ్‌పోస్టాఫీస్ లైన్, క్రిష్ణవేణి డిగ్రీ కాలేజి దగ్గర, నరసరావుపేట, పల్నాడు జిల్లా. 60. వడ్డెంపూడి భారతి, భర్త శ్రీకృష్ణ కేరాఫ్ ఎస్.సుసీల, వంశీటవర్స్, రామిరెడ్డిపేట, చైతన్య జూనియర్ కాలేజి దగ్గర, నరసరావుపేట ,పల్నాడు జిల్లా. 61. నాతాని రామకోటేశ్వరరావు, బాపనయ్య నగర్, రావిపాడు రోడ్, నరసరావుపేట, పల్నాడు జిల్లా. 62. కొరిటాల ఏడుకొండలు, జొన్నలగడ్డ (వి), నరసరావుపేట మం., పల్నాడు జిల్లా. 63. కంచేటి కోటయ్య, వైష్ణవి అపార్ట్‌మెంట్, 5వ లైను, ఎన్.జి.వో కాలని, నరసరావుపేట (మం), పల్నాడు జిల్లా. 64. ఈదర పోతురాజు, వసుంధర అపార్ట్‌మెంట్, పాతసమితి ఆఫీసు వద్ద, రామిరెడ్డిపేట, నరసరావుపేట మం., పల్నాడు జిల్లా. 65. తల్లపునేని భాస్కరరావు, అన్నవరం (వి), రొంపిచర్ల మం., పల్నాడు జిల్లా. 66. కొసరాజు లక్ష్మణరావు, సాయిరాం టవర్స్, రావిపాడు రోడ్, కాకతీయ నగర్, నరసరావుపేట మం., పల్నాడు జిల్లా, 67. పరిటాల చిరంజీవి, గోళ్ళపాడు (వి), ముప్పాళ్ళ (మం), పల్నాడు జిల్లా. 68. ఆలపర్తి రమేష్, రావిపాడు రోడ్, కాకతీయనగర్, నరసరావుపేట మం., పల్నాడు జిల్లా., 69. వేలం శంకరయ్య, సరస్వతి శిసుమందిర్ వద్ద. నరసరావుపేట, పల్నాడు జిల్లా, 70. వంకాయలపాటి కోటి లింగయ్య, తండ్రి శివరామకృష్ణయ్య, పొనుగుపాడు పోస్టు, ఫిరంగిపురం మం., 71. వుయ్యూరు విజయ శేఖర్, చంద్రమౌళి నగర్, గుంటూరు, గుంటూరు జిల్లా. 72. నలబోలు రామారావు, మణికంఠ అపార్ట్‌మెంట్, 5వ లైను, ఎన్‌జివో కాలనీ, నరసరావుపేట, పల్నాడు జిల్లా. 73. జమ్ముల శేషగిరి, తండ్రి వెంకట సుబ్బయ్య, పతేపురం (వి), సంతమాగులూరు (మం), బాపట్ల జిల్లా. 74. జమ్ముల హరికృష్ణ, తండ్రి రామేశ్వరరావు, పతేపురం (వి), సంతమాగులూరు (మం), బాపట్ల జిల్లా. 75. జమ్ముల గోపీ కృష్ణ, తండ్రి ఆదిశేషయ్య, పతేపురం (వి), సంతమాగులూరు (మం), బాపట్ల జిల్లా. 76. యం.రవీంద్రబాబు, కేరాఫ్ జమ్ముల గోపికృష్ణ, తండ్రి ఆదిశేషయ్య, పతేపురం (వి), సంతమాగులూరు (మం), బాపట్ల జిల్లా. 77. చిన్నమనేని రవీంద్రబాబు, గోగులపాడు (వి), రొంపిచర్ల మం., పల్నాడు జిల్లా. 78. ఎన్.బ్రహ్మం, కేరాఫ్ సాయిరామ్ టైలర్స్, ఎస్.కె.ఆర్.బి.ఆర్ మున్సిపల్ కాంప్లెక్స్, స్టేషన్‌రోడ్, నరసరావుపేట, పల్నాడు జిల్లా. 79. యల్లబోయిన వెంకటేశ్వర్లు, తండ్రి కృష్ణమూర్తి, ఇక్కుర్రు పోస్ట్, నరసరావుపేట మం., పల్నాడు జిల్లా. 80. దాసరి ధనమ్మ, భర్త తిరపతయ్య, ఇక్కుర్రు పోస్ట్, నరసరావుపేట మం., పల్నాడు జిల్లా. 81. కొంగర సుబ్రహ్మణ్యం, వైష్ణవి అపార్ట్‌మెంట్, రావిపాడురోడ్, నరసరావుపేట, పల్నాడు జిల్లా. 82. జమ్ముల అరుణ్‌బాబు, తండ్రి వీరయ్య, పి.హెచ్.సి రెడ్డిపాలెం, రొంపిచర్ల మం., పల్నాడు జిల్లా. 83. బొప్పూడి శ్రీనివాసరావు, తండ్రి పెదకోటయ్య, 8వ లైను, పెద్దచెరువు, నరసరావుపేట, పల్నాడు జిల్లా. 84. కోయ బాలాజి పార్ధవ శ్యాం, తండ్రి వెంకటేశ్వర్లు, అమరావతి అపార్ట్‌మెంట్ దగ్గర, 5వ లైను, ఎన్.జి.వో కాలని, పోస్టల్‌కాలని, నరసరావుపేట, పల్నాడు జిల్లా. 85. దివ్వకోలు వెంకటేశ్వర్లు, నవోదయ నగర్, నరసరావుపేట, పల్నాడు జిల్లా. 86. కొండ్రగుంట నాగరాజు, 5వ లైను, ఎన్‌జివో కాలని, నరసరావుపేట, పల్నాడు జిల్లా. 87. జమ్ముల శ్రీనివాసరావు, తండ్రి యోగయ్య, పతేపురం (వి), సంతమాగులూరు మం., బాపట్ల జిల్లా. 88. జమ్ముల కళ్యాణి, తండ్రి సింగరకొండ ఆంజనేయులు, పతేపురం (వి), సంతమాగులూరు మం., బాపట్ల జిల్లా. 89. బండ్ల రవితేజ, రామ హైట్స్, జూపల్లి సెంటర్, ప్రకాష్‌నగర్, నరసరావుపేట, పల్నాడు జిల్లా. 90. దావులూరి రవి, కేరాఫ్ జమ్ముల ఆంజనేయులు, పతేపురం (వి), సంతమాగులూరు మం., బాపట్ల జిల్లా. 91. లింగా గోవిందయ్య, రాఘవేంద్ర అపార్ట్‌మెంట్, రామిరెడ్డిపేట, నరసరావుపేట, పల్నాడు జిల్లా. 92. కొర్రపాటి వెంకటేశ్వరరావు, తండ్రి జగన్నాధం, శ్రీ వెంకటేశ్వర ఫ్లైయాష్ బ్రిక్స్, పెట్రోల్‌బంక్ దగ్గర, రావిపాడురోడ్, నరసరావుపేట, (మం), పల్నాడు జిల్లా. 93. గోరంట్ల మురళీకృష్ణ, తండ్రి సుబ్బారావు, బ్యాంక్ కాలనీ, ప్రకాష్‌నగర్, నరసరావుపేట, పల్నాడు జిల్లా. 94. కొలారి చంద్రమౌళి, తండ్రి వెంకయ్య, విఘ్నేశ్వర హోమ్స్, ఎన్‌జివో కాలనీ, 1వ లైను, నరసరావుపేట, పల్నాడు జిల్లా. 95. వీరవల్లి సుధాకర్ రావు, యూనియన్ బ్యాంక దగ్గర, రామిరెడ్డిపేట, నరసరావుపేట, పల్నాడు జిల్లా. 96. గద్దెల వీరాంజనేయులు, రావిపాడు (వి), నరసరావుపేట (మం), పల్నాడు జిల్లా. 97. కామని మునియ్య, కొత్త చెరుకుంపాలెం (వి), నూజెండ్ల మం., పల్నాడు జిల్లా. 98. పాలడుగు వెంకటేశ్వర్లు, ఎన్‌జివో కాలని, 4వ లైను, నరసరావుపేట (మం), పల్నాడు జిల్లా. 99. అబ్బూరి కోటయ్య, కాకతీయనగర్, నరసరావుపేట, పల్నాడు జిల్లా. 100. వీరగంధం సత్యనారాయణ, ప్రకాష్‌నగర్, నరసరావుపేట, పల్నాడు జిల్లా. 101. చంద్ర ఆంజనేయులు, కేర్ పబ్లిక్ స్కూల్ అపార్ట్‌మెంట్ ఎదురు, రామిరెడ్డిపేట, నరసరావుపేట, పల్నాడు జిల్లా., 102. చంద్ర రాజేశ్వరరావు, తండ్రి నరసయ్య, జీవన్ బేకరీ దగ్గర, అరండల్‌పేట, నరసరావుపేట, పల్నాడు జిల్లా. 103. దండ శ్రీనివాసరావు, బ్యాంక్ కాలనీ, ప్రకాష్‌నగర్, నరసరావుపేట, పల్నాడు జిల్లా. 104. కొల్లి నరేష్, తండ్రి వెంకటేశ్వర్లు, ఇక్కుర్రు పోస్ట్, నరసరావుపేట, పల్నాడు జిల్లా. 105. శీలంనేని సాంబశివరావు, కాకతీయ స్కూల్, పెదకూరపాడు పోస్టు & మం., పల్నాడు జిల్లా. 106. గొట్టిపాటి తులశమ్మ, భర్త వెంకట్రావు, పతేపురం (వి), సంతమాగులరు (మం), పల్నాడు జిల్లా. 107. బండి చలపతిరావు, ఎన్‌జివో కాలనీ, కొండ్రగుంట అపార్ట్‌మెంట్ మైన్‌రోడ్, నరసరావుపేట మం., పల్నాడు జిల్లా. 108. పాతూరి శ్రీధర్, తండ్రి సీతారామాంజనేయులు, పొనుగుపాడు పోస్ట్, ఫిరంగిపురం మం., పల్నాడు జిల్లా. 109. యన్నం అంజిరెడ్డి, పవన్ ఫ్యాన్సీ స్టేషన్‌రోడ్, నరసరావుపేట, పల్నాడు జిల్లా. 110. గుత్త శివరామయ్య, మామిళ్ళపల్లి (వి), సంతమాగులూరు మం., పల్నాడు జిల్లా. 111. ఏలూరి శేషగిరిరావు, తండ్రి వెంకటేశ్వర్లు. పతేపురం (వి), సంతమాగులూరు (మం), బాపట్ల జిల్లా. 112. ఏలూరి మహేష్, తండ్రి మాధవరావు, పతేపురం (వి), సంతమాగులూరు మం., బాపట్ల జిల్లా. 113. వేలం అంజయ్య, ఓల్డ్ చెకపోస్ట్ దగ్గర, రామిరెడ్డిపేట, నరసరావుపేట, పల్నాడు జిల్లా. 114. యెండ్లూరి మంగపతిరావు, సంగండెయిరీ పాయింట్, ఆవులసత్రం దగ్గర, సత్తెనపల్లి రోడ్, నరసరావుపేట, పల్నాడు జిల్లా. 115. సయ్యద్ అల్లాబక్షు, పనసతోట, మహాత్మాగాంధీ హాస్పిటల్ దగ్గర, నరసరావుపేట, పల్నాడు జిల్లా. 116. కుందుర్రు సీతారావమ్మ, భర్త రామారావు, కేరాఫ్ గుంటుపల్లి రమణబాబు, మసీద్ దగ్గర, బరంపేట, నరసరావుపేట, పల్నాడు జిల్లా. 117. వున్నం లచ్చయ్య, ఎ1 ఫంక్షన్‌హాల్ రోడ్, ప్రకాష్‌నగర్, నరసరావుపేట, పల్నాడుజిల్లా. 118. మేకా నాగేంద్రరావు, ఇండియన్ గ్యాస్ అమర్‌నాధ్ అపార్ట్‌మెంట్, ప్రకాష్‌నగర్, నరసరావుపేట, పల్నాడు జిల్లా. 119. ఆతుకూరి మనోహర్‌రావు, శారదాంబగుప్త ఇంటి ఎదురు, ప్రకాష్‌నగర్, నరసరావుపేట, పల్నాడు జిల్లా. 120. దండమూడి శిరీష, భర్త రాంబ్రహ్మం, మహాలక్ష్మినగర్, పెద్దచెరువు, నరసరావుపేట, పల్నాడు జిల్లా., 121. కొల్లి అంజలీ దేవి, తండ్రి జగన్నాధం, 1వ లైను, ఎన్‌జివో కాలనీ, నరసరావుపేట, పల్నాడు జిల్లా. 122. చల్లా శ్రీహరి, తిరుమల సీడ్స్, ఎస్.కెఆర్.బిఆర్ మున్సిపల్ కాంప్లెక్స్, స్టేషన్‌రోడ్, నరసరావుపేట, పల్నాడు జిల్లా. 123. పిడికిటి నాగమ్మ, కేరాఫ్ పిడికిటి లక్ష్మీనారాయణ, ఎ1, ఫంక్షన్‌హాల్‌రోడ్, ప్రకాష్‌నగర్, నరసరావుపేట, పల్నాడు జిల్లా. 124. వున్నం శ్రీనివాసరావు, కేరాఫ్ పిడికిటి లక్ష్మీనారాయణ, ఎ1, ఫంక్షన్‌హాల్‌రోడ్, ప్రకాష్‌నగర్, నరసరావుపేట, పల్నాడు జిల్లా. 125. నరిశెట్టి లక్ష్మయ్య, మతుకుమల్లి(వి), శావల్యాపురం (మం), పల్నాడు జిల్లా. 126. జమ్ముల వెంకటకృష్ణ, తండ్రి ఆంజనేయులు, పతేపురం (వి), సంతమాగులూరు మం., బాపట్ల జిల్లా. 127. జమ్ముల కోటేశ్వరరావు, తండ్రి భాస్కరరావు, పతేపురం (వి), సంతమాగులూరు మం., బాపట్ల జిల్లా. 128. రావి వీరరాఘవులు, బాలాజీ ఆర్కేడ్, ప్రకాష్‌నగర్, నరసరావుపేట, పల్నాడుజిల్లా. 129. పాలడుగు ప్రసాదరావు, ముప్పాళ్ళ (వి), ఈపూరు మం. పల్నాడు జిల్లా. 130. జమ్ముల విజయభాస్కర్, వెంకటేశ్వర్లు, పతేపురం (వి), సంతమాగులూరు మం., బాపట్ల జిల్లా. 131. జమ్ముల నాగేశ్వరరావు, తండ్రి పేరయ్య, రామ హైట్స్, జూపల్లి సెంటర్ వద్ద, ప్రకాష్‌నగర్, నరసరావుపేట, పల్నాడు జిల్లా. 132. బద్దుల రామారావు, తండ్రి రాఘవయ్య, మెయిన్‌రోడ్, ఎన్‌జివో కాలని, నరసరావుపేట, పల్నాడు జిల్లా, 133. కిలారి రామమోహన్‌రావు, వీరాంజనేయ ఫ్లవర్స్, పలకలూరు రోడ్, గుజ్జనగుండ్ల, గుంటూరు, గుంటూరు జిల్లా., 134. పి. జోత్స్న, పండరీపురం, చిలకలూరిపేట, పల్నాడు జిల్లా. 135. కొబ్బరి వెంకట్రావు, ప్రగతినగర్, 7 హిల్స్ అపార్ట్‌మెంట దగ్గర, హైదరాబాద్, తెలంగాణ. 136. కె.హరినాద్‌బాబు, 4వ లైను, ఎన్.జి.వో కాలనీ, నరసరావుపేట, పల్నాడు జిల్లా. 137. జె.బ్రహ్మయ్య, కేరాఫ్ కనుమూరి మోహన్‌రావు, 1వ లైను, ఎన్.జి.వో కాలనీ, నరసరావుపేట, పల్నాడు జిల్లా. 138. కె.రాజేంద్ర ప్రసాద్, కేరాఫ్ ఇన్‌ఫర్మాటిక్స్ కంప్యూటర్ సెంటర్, అరండల్‌పేట, నరసరావుపేట, పల్నాడు జిల్లా. 139. పోపూరి రమేష్‌బాబు, తండ్రి కృష్ణారావు, యడ్లపాడు పోస్ట్ & మం., పల్నాడుజిల్లా. 140. ఆరికట్ల శ్రీనివాసరావు, తండ్రి వెంకటరామయ్య, శ్రీనివాసనగర్, ప్రకాష్‌నగర్, నరసరావుపేట, పల్నాడు జిల్లా. 141. గద్దం మురళి కృష్ణ, తండ్రి వీరయ్య, రిజిష్టర్ ఆఫీస్‌లైన్, ప్రకాష్‌నగర్, నరసరావుపేట, పల్నాడు జిల్లా. 142. బండ్ల సీతారావమ్మ, భర్త ప్రకాశరావు, కాకతీయనగర్, నరసరావుపేట, పల్నాడు జిల్లా. 143. బండ్ల కోటేశ్వరరావు, తండ్రి ప్రకాష్‌రావు, కాకతీయనగర్, నరసరావుపేట, పల్నాడు జిల్లా. 144. బండ్ల కల్పన, భర్త కోటేశ్వరరావు, కాకతీయనగర్, నరసరావుపేట, పల్నాడు జిల్లా. 145. కోట వెంకట రమణ, భర్త వెంకటేశ్వర్లు, కాకతీయనగర్, నరసరావుపేట, పల్నాడు జిల్లా. 146. వుప్పుటూరి శివలక్ష్మి, భర్త వెంకటేశ్వర్లు, వీరవల్లి టవర్స్, రావిపాడు రోడ్, నరసరావుపేట, పల్నాడు జిల్లా. 147. చిట్టిపోతు సుబ్బారావు, లింగారావుపాలెం పోస్ట్, యడ్లపాడు (మం), పల్నాడు జిల్లా. 148. ఎ.వి.వి. బ్రహ్మానందం, గోగుల సీతారామయ్య నగర్, పెద్దచెరువు బైపాస్, నరసరావుపేట, పల్నాడు జిల్లా. 149. యం.కోటేశ్వరరావు, లావణ్య డ్రసెస్, స్టేషన్‌రోడ్, నరసరావుపేట, పల్నాడు జిల్లా. 150. పంగులూరి ప్రియాంక, కేరాఫ్ కొంగర సుబ్రహ్మణ్యం, వైష్ణవి టవర్స్, రావిపాటి రోడ్, నరసరావుపేట, పల్నాడు జిల్లా. 151. సి.హెచ్. రామాంజనేయులు, రాఘవేంద్ర టవర్స్, రామిరెడ్డిపేట, నరసరావుపేట, పల్నాడు జిల్లా. 152. గాలి జోస్పినమ్మ, తాటికొండ పోస్ట్ & మం. ఆంధ్రప్రదేశ్, 153. కోనేటి వెంకటరావు, పాత చెక్‌పోస్ట్ వద్ద, రామిరెడ్డిపేట, నరసరావుపేట, పల్నాడు జిల్లా. ...... రెస్పాండెంట్స్

సదరు పై నెంబరు పిటీషన్లో పిటీషనరు తనను ఇన్సాల్వెంట్ గా ప్రకటించమని ఇందలి పైన పేర్కొన్న రెస్పాండెంట్స్‌పై ఐపి దాఖలు చేసియున్నారు. సదరు ఐపి ది.13-03-2023న తేదీన మీకు నోటీసు నిమిత్తం వాయిదా వేయబడి ఉన్నది. ఇందు మూలంగా రెస్పాండెంట్స్ అందరికీ తెలియజేయునది ఏమనగా పైన ఉదహరించిన తారీకున ఉదయం 10.30 నిముషాలకు మీరు గానీ, మీ న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపలు తెలుపుకోగలరు. లేని యెడల మీ పరోక్షమందు ప్రతివాదులకు అభ్యంతరము లేదని భావించి తగు చర్య తీసుకొనెదరు.

వాయిదా తేదీ :13-03-2023

ఇట్లు, **కె.వి.స్వామి, ఆనంద్‌కుమార్ కొండ్రముట్ల,**
పిటీషనరు తరపు న్యాయవాదులు, నరసరావుపేట. సెల్. 9700375409

దోచిపెట్టేందుకే మోదీ ప్రభుత్వం

ప్రజాశక్తి-మాచర్ల

భారతదేశంలోని అతి కొద్దిమంది పెట్టుబడిదారులకు దేశ సంపదను మోది ప్రభుత్వం అడ్డగోలుగా దోచిపెడుతోందని సిఐటియు రాష్ట్ర నాయకులు గుంటూరు విజయ్‌కుమార్ విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ ఏప్రిల్ 5వ తేదీన ఢిల్లీ ప్రదర్శన జయప్రదం కోసం స్థానిక శ్రీ కోదండరామాలయంలో సిఐటియు సమావేశం మంగళవారం జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన విజయ్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు గత ప్రభుత్వం అమలు పర్చిన విధానాలను వ్యతిరేకిస్తూ మోది మాట్లాడిన మాటలను, ఆ సమయంలో చేసిన వాగ్దానాలను గుర్తు చేసుకుంటే ప్రజలను ఆయన ఎంత మోసం చేశారో అర్థమవుతోందన్నారు. ప్రజలపై మతం మత్తు మందు జల్లి, పెట్టుబడి దారులకు దేశ సంపదను వేల కోట్ల రూపాయలు దోచి పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెట్రోలు, గ్యాస్, డీజల్, నిత్యావసరాల ధరల భారంతో సామాన్యుడి జీవితం చిన్నాభిన్నం అవుతోందన్నారు. వేల కోట్ల రూపాయలను బ్యాంకుల నుండి రుణాలు పొందిన పెట్టుబడి దారులు చాలామంది ఎగగొట్టి విదేశాలకు వెళుతుంటే మోది ప్రభుత్వం చోద్యం చూస్తోందని దుయ్యబట్టారు. మోది అనుచరులను ప్రపంచ కుబేరులను చేసేందుకు, పేదలు దాచుకున్న సొమ్మును ఎల్.ఐ.సి లాంటి సంస్థల నుండి వేల కోట్లు తరలించి ప్రజలకు తీవ్ర అన్యాయం చేసినట్లు వివరించారు. కార్మికుల, కర్షకుల కనీస హక్కులు కూడా మోదీ పట్టించుకోవడం లేదన్నారు. ఢిల్లీలో జరిగే ప్రదర్శనను విజయవంతం చేసేందుకు అన్ని వర్గాల నుండి పెద్దఎత్తున హాజరు కావాలని కోరారు. సిఐటియు జిల్లా నాయకులు ఆంజనేయులు మాట్లాడుతూ పల్నాడు ప్రాంతం నుండి ఢిల్లీ ప్రదర్శనకు వెళ్ళేందుకు కార్మికుల నుండి మంచి స్పందన ఉందన్నారు. మన తరం భవిష్యత్‌తో పాటు భావి తరాల కోసం కూడా జరిగే ఈ ప్రదర్శన విజయవంతానికి అందరూ సహకరించాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు బండ్ల మహేష్, సురేష్, వెంకటరత్నం, శోభన్‌కుమార్, అంగన్‌వాడి, ఆశా వర్కర్స్ , మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర నాయకులు విజయ్‌కుమార్

ముప్పాళ్లలో నిర్వహించిన సదస్సులో మాట్లాడుతున్న బాలకృష్ణ

చలో ఢిల్లీని జయప్రదం చేయండి

ప్రజాశక్తి-ముప్పాళ్ల

ప్రధాని నరేంద్ర మోడీ ప్రజా వ్యతిరేక విధానాల గురించి కార్మికులు, కర్షకులు ఏప్రిల్ 5న తలపెట్టిన చలో ఢిల్లీని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షుడు గుంటుపల్లి బాలకృష్ణ పిలుపు నిచ్చారు. మండల కేంద్రంలో రైతు, కౌలు రైతు, వ్యవసాయ కార్మిక, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. బాలకృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా మార్చి చట్టాలను అణచి వేస్తోందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను, ప్రైవేటీకరించి అమ్మడం చేస్తోందని మండిపడ్డారు. వ్యవసాయ రంగంలో కార్పొరేట్ శక్తులను ప్రోత్సహిస్తోందని దుయ్యబట్టారు. రైతుల ఢిల్లీ ఉద్యమంలో ఇచ్చిన హామీలను విస్మరించిందన్నారు. కార్యక్రమంలో టి.అమర లింగేశ్వరరావు, కె.ప్రభాకర్, సాంబశివరావు, ఎమ్.వెంకటరెడ్డి, కె.సాంబశివరావు, వెంకటేశ్వర్లు, నరసింహారావు, ఇ.వెంకట రెడ్డి, రామారావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరాకు ప్రణాళికలు

ప్రజాశక్తి-నరసరావుపేట

వేసవి కాలం దృష్ట్యా పట్టణంలో ప్రతీ ఇంటికి మంచి నీరు అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఇన్‌చార్జి మున్సిపల్ కమిషనర్ డి.శ్రీనివాసరావు సిబ్బందిని ఆదేశించారు. నరసరావుపేట పురపాలక సంఘ సమావేశ మందిరంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. రాబోయే వేసవి దృష్ట్యా ముందస్తు చర్యల్లో భాగంగా పబ్లిక్ హెల్త్ ఆఫీస్, మున్సిపల్ స్కూల్, ప్రశాంతినగర్, మున్సిపల్ బంగ్లా వద్ద ఉన్న ఈఎల్‌ఆర్‌ఎస్ ట్యాంక్ లను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ట్యాంక్ ఆపరేటర్లు, ఫిట్టర్లతో మాట్లాడుతూ రక్షిత నీరు ఏయే సమయాల్లో సరఫరా చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. పట్టణంలో ప్రతి ఇంటికి మంచినీరు అందే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని, అవసరమైన ప్రాంతాల్లో వాల్స్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఇన్‌చార్జి మున్సిపల్ కమిషనర్ అన్నారు. ఇందుకు సంబంధించిన ప్రణాళికలను వార్డ్ ఇమ్యూనిటీ సెక్రటరీలు, ఫిట్టర్లు,అసిస్టెంట్ ఇంజనీర్లు సమన్వయం చేసుకొని త్వరగా ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. పట్టణంలోని అన్ని ఈఎల్‌ఆర్‌ఎస్ వాటర్ ట్యాంకుల వద్ద ఉన్న మోటార్ల పని తీరుపై ఆరా తీశారు. రాబోయే వేసవి కాలంలో పట్టణ ప్రజలకు ఎటువంటి అంతరాయం లేకుండా మంచినీటిని అందించాలని ఆదేశించారు.

ఘనంగా సైన్స్ దినోత్సవం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో మంగళవారం జన విజ్ఞాన వేదిక, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవం జరిగింది. ఇందులో భాగంగా విద్యార్థులకు జనరల్ సైన్స్ క్విజ్ పోటీ నిర్వహించారు. విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. ప్రథమ బహుమతి చైతన్య లిటిల్స్, ద్వితీయ బహుమతి చాణక్య, తృతీయ బహుమతి ఆర్వీఎస్ ఇంగ్లీష్ మీడియం, మోడరన్ గాంధీపేట విద్యార్థులు సంయుక్తంగా గెలుచుకున్నారు. జెవివి పల్నాడు జిల్లా అధ్యక్షులు డి.బుజ్జిబాబు, గ్రంథాలయ ఇన్‌ఛార్జి అధికారి డి. వీర్రాజు తదితరులు పాల్గొన్నారు. స్థానిక ఎఎంజి ఉన్నత పాఠశాల ప్రాంగణంలో విద్యార్థినీ విద్యార్థులు నిర్వహించిన విజ్ఞాన ప్రదర్శన ఆకట్టుకుంది. బిందు సేద్యం ద్వారా నీటి పొదుపు, రీజనరేటివ్ మెడిసిన్, ప్లాస్టిక్ వాడకం వద్దని తెలియ జేయడం ,స్పటికీకరణ చేసిన నీటి వినియోగంతో పాటు పలు విషయాలపై విద్యార్థులు తయారు చేసిన వివిధ ప్రాజెక్టుల ద్వారా వివరించారు. **యడ్ల పాడు:** స్థానిక శాఖా గ్రంథాలయంలో సైన్స్ డే నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ముత్తవరపు సీతారామయ్య పాల్గొన్నారు. విద్యార్థినీ విద్యార్థులకు నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. **నూజెండ్ల:** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులలో మూఢ విశ్వాసాలను రూపుమాపి శాస్త్రీయ భావజాల వ్యాప్తికి సైన్స్ ఎగ్జిబిషన్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. **వినుకొండ:** స్థానిక గుడ్ షెఫర్డ్ స్కూల్‌లో విద్యారినీవిద్యార్థులు వివిధ రకాలైన సైన్స్‌కు సంబంధించిన ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థుల యొక్క సైన్స్ ప్రాజెక్టులను సందర్శించి అభినందనలు తెలియజేశారు. స్థానిక నిర్మల ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నిర్వహించిన జాతీయ వైజ్ఞానిక దినోత్సవంలో విద్యారినీ విద్యార్థుల సైన్స్ కళా ప్రదర్శన ఆకట్టుకుంది. స్థానిక గీతాంజలి స్కూల్స్ లో నేషనల్ సైన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి పాఠశాల ప్రిన్సిపాల్ తేళ్ళ క్రిష్ణవేణి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారులు ప్రదర్శించిన డ్రిప్ ఇరిగేషన్ హైడల్ పవర్ స్టేషన్,శాటిలైట్, రాకెట్, మినీ థియేటర్, లైవ్ ఆర్గాన్స్ అఫ్ ఫిష్ మొదలగు మోడల్స్ చూపరులను విశేషంగా అలరించాయి. **మాచర్ల :** విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో చదివితే మంచి విజయాలు సాధించవచ్చునని అర్బన్ సిఐ బాలక్రిష్ణ, ఎం.ఇ.ఓ వేముల నాగయ్యలు అన్నారు. స్థానిక క్రిష్ణవేణి స్కూల్ ఆవరణలో జాతీయ సైన్స్ డే ను నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా హాజరైన అర్బన్ సిఐ, ఎం.ఇ.ఓలు సైన్స్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హనుమంతరావు, రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

వినుకొండలో..

వినుకొండలోని గుడ్‌షెఫర్డ్‌లో..

చిలకలూరిపేట శాఖా గ్రంథాలయంలో ..

అక్రమ నిర్మాణాన్ని పరిశీలించిన తహశీల్దార్

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలోని వనికుంటలో పొలాలకు వెళ్లే బాటలో నిర్మించిన అక్రమ నిర్మాణాన్ని తహశీల్దార్ ఆర్.వెంకటేశ్వర్లు నాయక్ మంగళవారం పరిశీలించారు. పొలాలకు వెళ్లే బాటలో గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అక్రమంగా దీనిని నిర్మాణం చేపట్టడంతో గ్రామస్తులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ తహశీల్దార్ కు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో దీనిని ఆయన పరిశీలించారు. ఆర్ అండ్ బి స్థలంలో దీని నిర్మాణం చేపట్టినట్లు గుర్తించారు. ఆర్ అండ్ బి అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఆయనతోపాటు డిప్యూటీ తహశీల్దార్ రాజశేఖర్ నాయక్, విఆర్ఒ నాసర్ సాహెబ్ ఉన్నారు.

క్రోసూరు మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా సాంబిరెడ్డి

ప్రజాశక్తి-క్రోసూరు

క్రోసూరు మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా ఈద సాంబిరెడ్డి, వైస్ చైర్మన్‌గా గార్లపాటి దాసు, డైరక్టర్స్ గా కునాల పద్మావతి, ఎస్.రాజు, ఎం.శ్రీనివాసరావు, వై.చిన కోటమ్మ, సిహెచ్ నరసింహారావు, బి.రాము ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రులు అంబటి రాంబాబు, ఎమ్మెల్యేలు నంబూరు శంకరరావు, పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, జిడిసిసి చైర్మన్ రాము, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

హాస్టళ్లల్లో న్యాయమూర్తి తనిఖీలు

ప్రజాశక్తి-వినుకొండ

మండల లీగల్ సర్వీస్ అథారిటీ చైర్మన్, వినుకొండ జూనియర్ సివిల్ జడ్జి ఎ.తౌషద్ హుస్సేన్ న్యాయవాదులతో కలసి కస్తూరిబా గాంధీ బాలికల హాస్టల్, సాంఘిక,సంక్షేమ బాలుర హాస్టల్‌ను మంగళవారం తనిఖీ చేశారు. పిల్లలకు ప్రతీ రోజు అందిస్తున్నా మెనూన్ పరిశీలించి, సక్రమంగా అమలు అవుతుందో లేదో అడిగి తెలుసుకున్నారు. హాస్టల్‌లో ఏమైనా ఇబ్బందులు, సమస్యలు ఉంటే తెలియజేయాలని కోరారు. విద్యార్థులు సమయపాలన, క్రమశిక్షణ పాటించాలని, అంకితభావంతో ఉండాలని, ఆటుపోట్లకు అలవాటు పడాలని, బాగా చదివి అవకాశాలు అందిపుచ్చుకోవాలని, ఇప్పటి నుండి భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని సూచించారు. ప్రాథమిక స్థాయి నుండే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, వాటిని గౌరవించాలని న్యాయమూర్తి తెలిపారు. హాస్టల్‌ను పరిశుభ్రంగా ఉంచుకోవాలని బార్ అసోసియేషన్ అధ్యక్షులు సామ్రాజ్యం తెలిపారు. కోశాధికారి పివిరమణారెడ్డి, కె.చెన్నకేశవరెడ్డి, శ్రీనివాసరెడ్డి సీనియర్, జూనియర్ న్యాయవాదులు, సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జొన్న శివశంకర్‌రావు,నాయకులు

మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలి

ప్రజాశక్తి -మంగళగిరి

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని ఈ ప్రభుత్వాన్ని రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మికులు సంఘటితమై మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని గుంటూరు జిల్లా రైతు సంఘం అధ్యక్షులు జొన్న శివశంకర్ రావు అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా మంగళవారం రాత్రి మంగళగిరి పట్టణంలోని రత్నాల చెరువులో గల సింహాద్రి శివారెడ్డి భవనంలో సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు ఆధ్వర్యంలో సదస్సు జరిగింది. సదస్కు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ఎస్ చెంగయ్యా అధ్యక్షత వహించారు. శివశంకర్‌రావు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాల వలన రైతులకు పండిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడం లేదని విమర్శించారు. ఈ విధానాలపై ఏప్రిల్ 5వ తేదీన చలో ఢిల్లీ కార్యక్రమం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ఈ ప్రాంత కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, కౌలు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సిఐటియు నాయకులు జెవి రాఘవులు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కార్మికులు సాధించుకొని అనుభవిస్తున్న కార్మిక హక్కులను రద్దు చేస్తున్నారని అన్నారు. నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మిక హక్కులను హరించి వేశారని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఉపాధి హామీ పనులు కొరకు నిధులు కేటాయింపులు తగ్గించారని అన్నారు. దీనివల్ల వ్యవసాయ కార్మికులకు పని దినాలు పడిపోతున్నాయని అన్నారు. ఉపాధి హామీ పనుల కొరకు నిధులు పెంచేందుకు జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి బాలకృష్ణ మాట్లాడుతూ కేంద్రం బడ్జెట్లో చేనేత కార్మికులకు నిధులు తక్కువ కేటాయించారని, చేనేత పరిశ్రమకు నిధులు పెంచాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి వై కమలాకర్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఈ కాటమరాజు తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి : సిఐటియు

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజి

ప్రజాశక్తి-తాడేపల్లి: అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చలో ఢిల్లీ జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం ప్రకాష్ నగర్ సిఐటియు కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని నరేంద్రమోడీ బిజెపి ప్రభుత్వం కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందని విమర్శించారు. ప్రజలపై భారాలు మోపుతూ, కార్పొరేట్ సంస్థలకు ప్రజాధనాన్ని కట్టబెడుతోందని మండిపడ్డారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చిందని విమర్శించారు. కార్మికుల శ్రమను యజమానులకు దోచిపెట్టడానికి తన వంతు ప్రయత్నాలు చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రబడ్జెట్ లో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేశారని చెప్పారు. కేంద్రం చేసిన దుర్మార్గాన్ని ఎండగట్టడంతో రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్ష పార్టీలు విఫలమయ్యాయని విమర్శించారు. ఏప్రిల్ 5న ఢిల్లీకి కార్మికులు, కర్షకులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. సిఐటియు పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను కార్మిక వర్గంతో పాటు ఇతర ప్రజానీకంలోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కోరారు. సమావేశంలో నాయకులు కె.కరుణాకర్‌రావు, బి.వెంకటేశ్వర్లు, కె.వెంగమ్మ, కె.బాబూరావు, కె.లక్ష్మి, వి.రేణుక,పి.మేరి, కొండయ్య, ఎం.కామాక్షి, వెంకన్న,బి.కమల, సుజాత తదితరులు పాల్గొన్నారు.

సిరిపురం పంచాయతీ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-మేడికొండూరు

పంచాయతి కార్మికులకు ప్రభుత్వం ఉత్తర్వుల మేరకైనా కనీస సదుపాయాలు అమలు చేయకపోవడం అన్యాయమని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజీ అన్నారు. ఈ మేరకు మండలంలోని సిరిపురం గ్రామపంచాయతి కార్యాలయం వద్ద కార్మికులు మంగళవారం ధర్నా చేశారు. నేతాజి మాట్లాడుతూ పంచాయతీ వర్కర్లకు ప్రతినెలా 1వ తేదీన జీతాలు ఇవ్వాలని, వారానికి ఒకరోజు సెలవు ఇవ్వాలని, యూనిఫారం, సబ్బులు, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పిఎఫ్ సౌకర్యం అమలు చేయాలని కోరారు. గతేడాది ఆగస్టులో జిల్లా పంచాయతీ అధికారి ఉత్తర్వులు ఇచ్చినా పంచాయతీ కార్మికులకు దిగువ స్థాయిలో ఇప్పటికీ వీటిని అమలు చేయడం లేదని అన్నారు. వైసిపి గత ఎన్నికల మేనిఫెస్టోలో చిరుద్యోగులందరికీ కనీసం రూ.10 వేలకు తక్కువ లేకుండా జీతం చెల్లిస్తామని వాగ్దానం చేసినా సిరిపురం పంచాయతీలో టెండర్ కార్మికులకు, గ్రీన్ అంబాసిడర్లకు ఇది అమలు కావడం లేదని అన్నారు. జీతాల పెంపుదల, సౌకర్యాల అమలు కోసం ఐక్యమై ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. ధర్నాకు కౌలురైతు సంఘం నాయకులు బి.రామకృష్ణ మద్దతు తెలిపి మాట్లాడారు. ధర్నా అనంతరం యూనియన్ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గొర్రెపాటి నాగేశ్వరరావు, కార్యదర్శిగా ప్రత్తిపాటి ఆనందబాబు, కోశాధికారిగా మేడా ఆంజనేయులు ఎన్నికయ్యారు.

మేడికొండూరులో ధర్నా చేస్తున్న కార్మికులు


ఎంఇఓకు వినతి పత్రం అందజేస్తున్న కార్మికులు

కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి - చేబ్రోలు

మధ్యాహ్నన్న భోజనం పథకం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలని కోరుతూ చేబ్రోలు ఎంఇఒకు మధ్యాహ్న భోజన పథకం యూనియన్ (సిఐటియు) అధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు దండా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జగనన్న గోరుముద్ద అని ఘనంగా చెప్పుకుంటూ పదకం నిర్వహణకు అవసరమైన నిధులు మంజూరు చేయకుండా కాలయాపన చేయటం సరికాదని అన్నారు. జగనన్న గోరుముద్ద మెనూ నిర్వహణకు అవసరమైన నిధులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్నదారుల కారణంగా నిర్వాహకుల వేతనాలు పెంచాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. గ్యాస్ సిలిండర్లు ఇవ్వాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్ హనుమంతరావు, మధ్యాహ్న భోజన నిర్వాహకులు ముక్తేశ్వరమ్మ, సుజాత పాల్గొన్నారు.

పని చేయలేకపోతే బదిలీపై వెళ్లొచ్చు

- అధికారులపై ఆగ్రహించిన చైర్‌పర్సన్
- ఉద్వేగానికి గురైన ఎంఈ..
- దీర్ఘకాలిక సెలవుపై వెళ్తానని స్పష్టం

ప్రజాశక్తి -తెనాలి

ప్రతి సమావేశంలోనూ ఇంజనీరింగ్ విభాగం పైనే ఫిర్యాదులొస్తున్నాయని, అధికారులు ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, పని చేయలేకపోతే బదిలీపై వెళ్లిపోవచ్చు అంటూ మున్సిపల్ చైర్ పర్సన్ సయ్యద్ ఖలేదా నసీం అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పురపాలక సంఘం కౌన్సిల్ హాలులో మంగళవారం కౌన్సిల్ సాధారణ సమావేశం ఛైర్పర్సన్ అధ్యక్షతన జరిగింది .అజెండాలో పొందుపరచిన 44 అంశాలపై చర్చ ప్రారంభమైంది. ఆ సమయంలో వైసీపీ కౌన్సిలర్ తాడిబోయిన రామయ్య లేచి ఆదిత్య సంస్థ వారికి రక్షిత మంచినీటి పైప్ లైన్ పనులు అప్పగించారని, వారు సకాలంలో పనులు పూర్తి చేయడంలో విఫలమయ్యారన్నారు. పైపు లైన్ కోసం గుంతలు తవ్వి వదిలేశారని, గోతులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. పనులు చేయని కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవడంలో ఎందుకు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని ప్రశ్నించారు. అదే సమయంలో అధికార పార్టీకి చెందిన కౌన్సిలర్లు అత్తోట నాగవేణి, పెదలంక లక్ష్మీలావణ్య, షేక్ ఇస్మాయేలు, మొగల్ రహ్మత్ భేగ్ లేచి తమ వార్డులలోనూ అదే పరిస్థితి నెలకొందని, కౌన్సిల్ ఆమోదం తెలిపిన పనులు కూడా ప్రారంభం కావడంలేదన్నారు. సంబంధిత కాంట్రాక్టర్ పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో ఇంజనీరింగ్ విభాగం అధికారులు చెప్పాలని కోరారు. అధికార పార్టీ కౌన్సిలర్లే వరుసగా కౌన్సిల్ సమావేశాలలో ప్రశ్నిస్తుండటంతో ఆగ్రహించిన చైర్‌పర్సన్, ప్రతి సమావేశంలో ఇంజనీరింగ్ విభాగం పైనే ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. అధికారులు ఎందుకు తమ ప్రవర్తనను మార్చుకోవడం లేదని ప్రశ్నించారు. అధికారుల నిర్లక్ష్యం ప్రభావం వార్డ్ కౌన్సిలర్ల పై పడుతుందన్నారు. ఇష్టం లేకపోతే బదిలీపై వెళ్లొచ్చు అన్నారు. అదే సమయంలో టీడీపీ కౌన్సిలర్లు పసుపులేటి త్రిమూర్తి, అడుసుమల్లి వెంకటేశ్వరరావు, దేసు యుగంధర్ జోక్యం చేసుకొని మాట్లాడుతూ అధికార పార్టీ కౌన్సిలర్ల వార్డులోనే పరిస్థితి ఇలా ఉంటే ప్రతిపక్షంలో ఉన్న మా గతి ఏంటని ప్రశ్నించారు. అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

సమావేశంలో మాట్లాడుతున్న రామయ్య

భావోద్వేగానికి గురైన మున్సిపల్ ఇంజనీర్ మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి కౌన్సిలర్లు ప్రశ్నల వర్షం కురిపించడం, అదే సమయంలో చైర్‌పర్సన్ ఆగ్రహించడంపై ఆయన మనస్థాపానికి గురయ్యారు. ఇంజనీరింగ్ విభాగం పనితీరుకు తాను పూర్తి బాధ్యత వహిస్తున్నానని, దీర్ఘకాలిక సెలవుపై వెళతానన్నారు. కొందరు కౌన్సిలర్లు ఆయనను సముదాయించే ప్రయత్నం చేశారు. ఈలోగా కమిషనర్ ఎం.జశ్వంతరావు జోక్యం చేసుకొని కౌన్సిలర్లు చెప్పిన ప్రతి సమస్యను ఇంజనీరింగ్ విభాగంతో బుధవారం సమావేశం నిర్వహించి పరిస్థితిని చక్కదిద్దేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం చైర్ పర్సన్, కౌన్సిలర్లు అజెండా అంశాలను ఆమోదిస్తున్నట్లు ప్రకటించి సమావేశం ముగించారు. సమావేశంలో కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

శీనివాసరావను సత్కరిస్తున్న థియేటర్ కమిటీ

తబలా విద్వాంసుడు శ్రీనివాసరావుకు సత్కారం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ఎన్టీఆర్ శతాబ్ది ఉత్సవాల్లో మంగళవారం పట్టనానికి చెందిన కళాకారుడు, తబలా విద్యాంసుడు కేమిశెట్ట శ్రీనివాసరావును థియేటర్ కమిటీ సత్కరించింది. మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ సారధ్యంలో నిర్వహిస్తున్న ఎన్టీఆర్ శతాబ్ది ఉత్సవాల్లో ఎన్టీఆర్ నటించిన సతీ అనసూయ చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించారు. కళాకారుల సత్కారాల్లో భాగంగా శ్రీనివాసరావును థియేటర్ కమిటీ సభ్యులు జెట్టి శ్రీనాద్ , లక్కరాజు లక్ష్మణరావు, ఆరాధ్యుల ఆదినారాయణ, కె.రామారావు, ఎస్.మల్లిఖార్జునరావు, కె.రవీంద్రకుమార్ సత్కరించారు. కార్యక్రమంలో అయినాలమల్లేశ్వరావు, డి.భవాని, పి.పోతురాజు, ఎం.వెంకట్ పాల్గొన్నారు.

శ్రీనివాసరావు మృతికి సిపిఎం సంతాపం

ప్రజాశక్తి-గుంటూరు

ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యు.టి.ఎఫ్) సీనియర్ నాయకులు జి.శ్రీనివాసరావు మృతికి సిపియం జిల్లా కార్యదర్శి పాశం రామారావు ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. పొన్నూరు ప్రాంతంలో శ్రీనివాసరావు ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారని, జెవివి నాయకులుగా శాస్త్రీయ ధృక్పదం పెంచటానికి కృషి చేశారన్నారు. ప్రజాశక్తి దినపత్రిక ఏజెంటుగాను, సిపియం సభ్యునిగా సుదీర్ఘకాలం పనిచేశారన్నారు. ఆయన మృతి ప్రజాతంత్ర ఉద్యమానికి తీరని లోటన్నారు. శ్రీనివాసరావు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఒప్పంద పత్రాలను అందజేస్తున్న వీసీ రాజశేఖర్ పట్టేటి

ఎఎన్‌యు, కెఎల్‌యు మధ్య ఒప్పందం

ప్రజాశక్తి -ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయానికి, కోనేరు లక్ష్మయ్య విశ్వవిద్యాలయానికి మధ్య మంగళవారం అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ అవగాహన ఒప్పంద పత్రాలను ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.కరుణ, కోనేరు లక్ష్మయ్య విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్.ఏ జగదీష్ లు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ ఛాంబర్‌లో మార్చుకున్నారు. ఉపకులపతి పట్టేటి రాజశేఖర్ మాట్లాడుతూ ఈ అవగాహన ఒప్పందం ఇరు విశ్వవిద్యాలయాలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు.ఒప్పందంలో భాగంగా మేనేజ్మెంట్, సైన్సెస్, హుమనిటీస్ ,టెక్నాలజీ రంగాలలో ఇరు విశ్వవిద్యాలయాల టీచింగ్ ,రీసెర్చ్ , ట్రైనింగ్ అభివృద్ధి చెందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. వివిధ ప్రాజెక్టుల సబ్మిట్ చేయటంలో,ఎంబీఏ ,ఎం.ఫార్మసీ ఎంఎస్సీ ,ఎంటెక్, పరిశోధక విద్యార్థులను మార్గనిర్దేశనం చేయడంలోనూ ఈ ఒప్పందం తోడ్పడుతుందని చెప్పారు. ఇరు విశ్వవిద్యాలయాలలోని లేబరేటరీలను ఇరువురు వాడుకోవచ్చని తెలిపారు. ఇరు విశ్వవిద్యాలయాల వారు గెస్ట్ లెక్చర్స్ మరియు ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్‌ని కలిసి జరుపుకోవచ్చు అని చెప్పారు. కార్యక్రమంలో రెక్టార్ ప్రొఫెసర్ వరప్రసాద్ మూర్తి, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ప్రమీలరాణి, ఆర్కిటెక్చర్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ శ్రీనివాసరెడ్డి, డీన్ సీడీసీ ప్రొఫెసర్ మధుబాబు మరియు యూనివర్సిటీ ఇంజినీర్లు కుమార్ రాజు,సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతులకు పంట రుణాలివ్వండి : కలెక్టర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లాలో అర్హత కలిగిన కౌలు రైతులందరికీ ప్రభుత్వ లక్ష్యం మేరకు అన్ని బ్యాంకులు తప్పనిసరిగా వ్యవసాయ రుణాలను అందించాలని కన్సల్టేటివ్ కమీటి చైర్మన్, జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి జిల్లా బ్యాంకర్లను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం ఎస్.ఆర్.శంకరన్ హాల్ నందు డి.సి.సి,జిల్లా స్థాయి కమిటి తో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకునేందుకు వంద శాతం జిల్లాలోని ప్రతీ పేద వానికి తప్పనిసరిగా ప్రభుత్వ రుణాలను అందించి, వారిలో జీవన ప్రమాణాలను పెంచి ఆర్థిక పురోగతి సాధించేలా కృషి చేయాలని ఆదేశించారు. 'నవోదయం' కార్యక్రమం ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి విద్యా,ఉపాధి, వ్యాపార అవకాశాలను కల్పిస్తూ పెద్ద ఎత్తున రుణాలు అందివ్వాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆయా సామాజిక వర్గాల అభివృద్ధి కోసం చేస్తున్న కృషికి తగిన తోడ్పాటు అందివ్వాలని కోరారు. స్టాండప్ ఇండియా, పి.ఎం.ఈ.జి.పి, సుక్ష్మ, చిన్న తరహ పరిశ్రమలు స్థాపనకు బ్యాంకర్లు నిరుద్యోగ యువతకు తగిన ఉపాధి అవకాశాలను కల్పించాలన్నారు. వ్యవసాయ, పశు సంవర్ధక శాఖ, మత్స్య శాఖ, డి.ఆర్.డి.ఎ, మెప్మా ఇతర ప్రాధాన్యత రంగాలకు పెద్ద ఎత్తున రుణాలను అందివాలని ఆదేశించారు. రుణాల రికవరీ ఎంత ప్రాధాన్యం ఇస్తున్నామో అదే తరహాలో పేదల రుణాలకు బ్యాంకర్లు తోడ్పాటును అందించాలన్నారు. సమావేశానికి రాని బ్యాంకర్లకు సంజాయషి నోటిసులు ఇచ్చి చర్యలు తీసుకోవాలని ఎల్.డి.ఎంను ఆదేశించారు. దీనిపై తప్పని సరిగా రాష్ట్ర స్థాయి అధికారులతో మాట్లాడతామన్నారు. నాబార్డ్ ఎ.జి.ఎం. కే.ఆర్.కే. కార్తీక్ మాట్లాడుతూ బ్యాంకర్ల ద్వారా రుణాలను పొందేవారికి సకాలంలో స్పందించడం ద్వారా రైతులు, పేద ప్రజలకు మరింత మేలు జరుగుతుందని అన్నారు. డి.సి.ఎస్. కన్వీనర్, యునియన్ బ్యాంకు జిల్లా ఎ.జి.ఎం రవీంద్ర నాయక్, రిజేర్వ్ బ్యాంకు జిల్లా అధికారి, (ఏల్.డి.ఓ)ప్రవీణ్, లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేశ్వర్లు, వ్యవసాయ శాఖ అధికారి మురళి,ఉద్యాన శాఖాధికారి బి.జె.బెన్ని, డిఆర్‌డిఎపి.డి. బాలునాయక్, పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి కాంతారావు, జిల్లా మత్స్య శాఖ అధికారి సంజీవరావు, నవోదయం నోడల్ అధికారి సంజీవరావు, పాల్గొన్నారు.

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శివశంకర్

లబ్ధిదారులకు చెక్కు అందజేత

రాష్ట్ర ప్రభుత్వం నాలుగో విడత రైతు భరోసా, పీఎం కిసాన్ నిధులను విడుదల చేశారు. వర్చువల్ విధానంలో మంగళవారం ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పల్నాడు జిల్లాకు సంబంధించి వైఎస్సార్ రైతు భరోసా పీఎం కిసాన్, ఇన్‌పుట్ సబ్సిడీ కింద 91 వేల 237 మంది రైతులకు గాను 76 కోట్ల 99 లక్షల భారీ చెక్కును లబ్ధిదారులకు అందజేశారు.

ప్లాస్టిక్ నియంత్రణకు సహకరించండి

ప్రజాశక్తి-నరసరావుపేట

మితిమీరిన ప్లాస్టిక్ కవర్ల వినియోగంతో పర్యావరణానికి ముప్పు పొంచి ఉందని, వాటి నిషేధానికి వ్యాపారస్తులు సహకరించాలని ఇన్‌చార్జి మున్సిపల్ కమిషనర్ డి.శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం స్థానిక పురపాలక సంఘం కార్యాలయ సమావేశ మందిరంలో చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులతో, ప్లాస్టిక్ వ్యాపా రస్తులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇన్‌చార్జి మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ120 మైక్రాన్స్ కన్నా తక్కువ, ఇతర ప్లాస్టిక్ కవర్లను ప్రభుత్వం నిషేధించిన నేపథ్యంలో వ్యాపారస్తులు సహకరించాలని కోరారు. పట్టణంలోని వ్యాపారస్తులు, హోటళ్లు, బార్ అండ్ రెస్టారెంట్లు ప్లాస్టిక్ వినియోగిస్తే జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. పురపాలక సంఘం ఆధ్వర్యంలో తనిఖీ బృందాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ రామకోటయ్య, ఇన్ ఛార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఎస్టీ హాస్టళ్లలో మెరుగైన సౌకర్యాలు

ప్రజాశక్తి- విజయపురిసౌత్

గిరిజన సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి వరలక్ష్మి తెలిపారు. విజయపురిసౌత్ లోని గిరిజన సంక్షేమ వసతి గహాన్ని మాచర్ల జడ్పీటీసీ మల్లు స్వామి తో కలిసి ఆమె మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గహంలో స్వచ్ఛ భారత్ లో భాగంగా నూతనంగా నిర్మిస్తున్న మరుగుదొడ్ల ను పరిశీలించారు. అనంతరం విద్యార్థుల హాస్టల్‌ను సందర్శించి విద్యార్థులకు అందే సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు.

వేగవంతంగా భూ రీసర్వే

ప్రజాశక్తి-విజయపురిసౌత్

ప్రభుత్వం చేపట్టిన వైయస్సార్ శాశ్వత భూహక్కు, భూరక్షణ పథకం కింద మాచర్ల మండలంలోని తాళ్లపల్లి, పసివేముల, నాగులవరం గ్రామాల్లో భూ సర్వే నిమిత్తము ఫైట్ ఒకటి ఫై అవుతోందని మాచర్ల తహశీల్దార్ జి.రమేష్ బాబు తెలిపారు. రెవెన్యూ,సర్వే వాళ్ళకు పూర్తి సహకరించి ఈ కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు.వారి వెంట ఆర్ఐ ఫణిందర్, సర్వేయర్ పవన్ కుమార్ ఉన్నారు.

ఘనంగా టైలర్స్ దినోత్సవాలు

ప్రజాశక్తి-ముప్పాళ్ల

అంతర్జాతీయ టైలర్స్ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమెన ముప్పాళ్లలో టైలర్స్ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుట్టమిషన్ అవిష్కర్త విలియం హౌం చిత్ర పటానికి, ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మండల టైలర్స్ అసోషియేషన్ మాజీ అధ్యక్షుడు సలీం చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే **అచ్చంపేట:** స్థానిక స్టేట్ బ్యాంకు వద్ద అచ్చంపేట పేరం టాలమ్మ టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టైలర్స్ దినోత్సవం నిర్వహించారు.**వినుకొండ :** స్థానిక రైలు పెట్టలోని టైలర్స్ అసోసియేషన్ హాల్‌లో టైలర్స్ డే వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ఈ.ఎం.డి. ఇస్మాయిల్ అధ్యక్షత వహించారు. **మాచర్ల:** స్థానిక మెడికల్ అసోసియేషన్ హాల్‌లో రోటరీ క్లబ్, పఠాన్ బుడేసాహెబ్ ట్రస్ట్‌లు సంయుక్తంగా టైలర్స్ డే కార్యక్రమం నిర్వహించారు. **పెదకూరపాడు:** . టైలర్స్ డే సందర్భంగా రోగులకు పండ్లు రొట్టెల ను పంపిణీ చేశారు.

మారణాయుధాలతో బెదిరించి దోపిడీ

నలుగురు యువకుల అరెస్టు

ప్రజాశక్తి - గురజాల

మహిళలను బెదిరించి ఆభరణాలను దోచుకునే కేసులో నలుగుర్ని పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు వివరాలను పల్నాడు జిల్లా గురజాల డీఎస్పీ జయరాంప్రసాద్ గురజాల పోలీస్ స్టేషన్‌లో మంగళవారం వెల్లడించారు. దాచేపల్లి మండలం నడికుడికి చెందిన తమ్మిశెట్టి సాగర్ బాబు, వల్లనీరు ఉదయ్ కుమార్, షేక్ ఆజాద్ అలీ, గురజాల మండలం చర్లగుడిపాడుకు చెందిన అనుముల ఆంజనేయులు ఇటివల కాలంలో వరుసగా దొంగతనాలకు పాల్పడుతున్నారు. పలు ఫిర్యాదుల నేపథ్యంలో వీరిని అరెస్టు చేసి, రెండు నాటు తుపాకులు, కత్తులు స్వాధీనం చేసుకున్నామని డీఎస్పీ చెప్పారు. వీరంతా యువకులేనన్నారు. సమావేశంలో గురజాల పట్టణ సిఐ ప్రభాకర్, ఎస్ఐ టి.అశోక్ బాబు, అనంతకృష్ణ, ఎఎస్ఐ స్టాలిన్ పాల్గొన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ జయరామ్‌ప్రసాద్. చిత్రంలో నిందితులు, స్వాధీనం చేసుకున్న ఆయుధాలు

అక్రమ మైనింగ్‌కు మా పార్టీ వ్యతిరేకం : ఎమ్మెల్యే కాసు

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

మాచవరం మండలం లోని చెన్నైపాలెం, తంగేడు గ్రామాల పరిధిలోని అటవీ ప్రాంతంలో అక్రమ మైనింగ్ నిర్వహిస్తున్నారంటూ ఓ దినపత్రికలో ఇటీవల వచ్చిన కథనంపై ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి మంగళవారం ప్రకటన విడుదల చేశారు. తమ ప్రభుత్వం అక్రమ మైనింగ్ వ్యతిరేకమని, ఎవరు చేసినా వదిలిపెట్టేది లేదని తెలిపారు. మైనింగ్ జరుగుతున్న విషయం తెలియగానే మైనింగ్ శాఖ అధికారులను ఆదేశించామని, పూర్తి వివరాలు సేకరించి అక్రమ మైనింగ్ అని రుజువైతే వారిపై చర్యలు తీసుకోమన్నానని తెలిపారు. గురజాల నియోజకవర్గంలో అక్రమాలకు తావు లేదని 2014–2019 సంవత్సరాల మధ్యలో అక్రమ మైనింగ్ ఎవరు చేశారో ప్రజలకు తెలుసునని తెలిపారు. తెలుగుదేశం పార్టీ నాయకులు తనపై బురద చల్లేందుకు ప్రయ త్నం చేస్తూ వారిపై వారే బురద చల్లు కుంటున్నారని విమర్శించారు. అక్ర మైనింగ్, ఇతర అసాంఘిక కార్యకలాపాలు ఎవరు చేపట్టినా సరే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.

'ప్రీతి మృతికి కారణమైన డాక్టర్‌ను ఉరి తీయాలి'

ప్రజాశక్తి-వినుకొండ

డాక్టర్ ధరావత్ ప్రీతి నాయక్ మృతికి కారణమైన డాక్టర్ సైఫ్‌ను బహిరంగంగా ఉరి తీయాలని నంగార భేరీ సేవాలాల్ సేన ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక శివ స్తూపం సెంటర్ వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నంగార భేరీ సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు కృష్ణా నాయక్ ,పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు కాంత నాయక్ లు మట్లాడుతూ ఆమెది ముమ్మాటికీ హత్యేనని అన్నారు .ఎన్ని ప్రభుత్వాలు మారిన చట్టాలు మాత్రం మారడం లేదని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకూడదని కఠిన చట్టాలు తీసుకురావాలన్నారు. బాధ్యత కుటుంబాన్ని తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

రూ.36 లక్షల మిగులుతో మాచర్ల బడ్జెట్

ప్రజాశక్తి-మాచర్ల

రూ 36లక్షల మిగుల బడ్జెట్‌కు మాచర్ల పురపాలక సంఘం ఆమోదం తెలిపింది. మంగళవారం ఉదయం మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో చైర్మన్ బోయ రఘురామిరెడ్డి అధ్యక్షతన బడ్జెట్ సమావేశం జరిగింది. రూ 11కోట్ల 98లక్షల ఆదాయం, రూ 11 కోట్ల 62లక్షల వ్యయంతో బడ్జెట్‌ను రూపొందించారు. బడ్జెట్ పూర్తి సారంశాన్ని కమిషనర్ ఇవి రమణబాబు స్వయంగా చదివి కౌన్సిల్‌కు అవగాహన కల్పించారు. అందరికి ఆమోదయోగ్యమైన బడ్జెట్ అని కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సందర్భంగా చైర్మన్ బోయ రఘురామిరెడ్డి మాట్లాడుతూ రూ.57 కోట్లతో రూపొందించిన పలు ప్రతిపాదనలను మున్సిపల్ శాఖకు పంపినట్లు వివరించారు. త్వరలో స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా మాచర్లకు ప్రత్యేక బృందం రానున్నట్లు వివరించారు. వైస్ చైర్మన్ పోలూరి నరసింహారావు మాట్లాడుతూ పట్టణంలో ప్రధాన కూడళ్ళలో టాయ్‌లెట్స్ ఏర్పాటు చేయాలన్నారు. విచ్చలవిడిగా తిరుగుతున్న కుక్కలు, పందులు, కోతులు, ఆవులను పట్టుకునే ఏర్పాటుపై చర్యలు తీసుకోవాలన్నారు. 1వ వార్డు కౌన్సిలర్ గట్ల అరుణకుమారి మాట్లాడుతూ మున్సిపల్ కార్యాలయానికి వచ్చే మెప్మా మహిళలకు టాయిలెట్స్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని.. సమస్యను పరిష్కరించాలని కోరారు.

'నెలలు గడుస్తున్నా పనులు పూర్తి కాలేదు'

ప్రజాశక్తి-చిలకలూరిపేట

స్థానిక శ్రీ మైలవరపు గుండయ్య కౌన్సిల్ హాల్‌లో మున్సిపల్ కౌన్సిల్ సమావేశం మంగళవారం ఉదయం 11 గంటలకు జరిగింది. ఈ సమావేశంలో అజెండాలోని 86 అంశాలను ఆమోదించారు. అయితే లక్షల రూపాలయల పనులు జరుగుతున్నాయని చెబుతున్నారే కానీ రూ.50 వేల రూపాయల పనికి కొబ్బరికాయలు కొట్టి నెలలు గడుస్తున్నా ఎందుకు ఆ పనులు పూర్తి కాలేదని 8వ వార్డు టిడిపి కౌన్సిలర్ కొత్త కుమారి ప్రశ్నించారు. అమృత పథకం కింద పనులు ఎంతవరకు జరిగాయి, ఆ పథకం పూర్తయితే మున్సిపాలిటికి లక్షల రూపాయలు నష్టం వాటిల్లుతోందనా? అని ప్రశ్నించారు. ఒక వ్యక్తి ఇంటి వద్ద నుండి పొలాల్లోకి రోడ్డు వేసేందుకు కోటిన్నర రూపాయలు వెచ్చించారని, అంత అవసరం ఏమొచ్చిందని ప్రతిపక్ష నాయకుడు గంగా శ్రీనివాసరావు ప్రశ్నించారు. ఆ నిధులను ఇతర వార్డుల అభివృదికి కేటాయించాల్సింది పోయి ఈవిధంగా ఖర్చు చేస్తారా అని మండపడ్డారు. అక్రమ బ్రాందీ షాపులను ఎందుకు తొలగించలేదని గంగా శ్రీనివాసరావు ప్రశ్నించారు. గందరగోళం మధ్య సమావేశం ముగిసింది. కార్యక్రమంలో మున్సిపల్ ఉద్యోగులు, కౌన్సిలర్ల పాల్గొన్నారు.

వేతన దారులు పనిచేసేలా చర్యలు

ప్రజాశక్తి - యడ్లపాడు: డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ జోసఫ్ కుమార్ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం సిబ్బందితో మంగళవారం వేజ్ సీకర్స్ మొబి లైజేషన్‌పై సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామ స్థాయిలో పని చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్స్ వేతనదారులను చైతన్య పరచి ప్రతి గ్రామం నుండి 200 మంది వచ్చే సోమ వారం నుండి వేతనదారులు పనిచేసేలా తగు చర్యలు తీసు కోవాలని, పని చేస్తున్న వేతనదారులు వారి బ్యాంకు ఖాతాకు ఆధార్ అనుసంధానం చేయించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎపిఒ విజయ్‌కుమారి, సాంకేతిక సహాయకులు మాధవి, సతీష్, కంప్యూటర్ ఆపరేటర్, ఫీల్డ్ అసిస్టెంట్లు హాజరయ్యారు.

మంగళగిరి ఎస్ఆర్ఎంలో విద్యార్థికి బహుమతిని అందజేస్తున్న ముఖేష్ త్రిపాఠి

తుళ్ళూరు విట్ యూనివర్శిటీలో మాట్లాడుతున్న బివిఆర్ మోహన్‌రెడ్డి

మేడికొండూరులో మాట్లాడుతున్న సూర్య బాసర స్కూల్ డైరెక్టర్ మురళీ మోహన్

పరిశోధనలతోనే వైజ్ఞానిక ప్రగతి

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్ :పరిశోధనలతోనే వైజ్ఞానిక ప్రగతి మెరుగపడుతుందని, పరిశోధనలపై విద్యార్థులకు ఆసక్తిని పెంచడం విద్యాసంస్థల ప్రథమ కర్తవ్యమనీఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ ముఖేష్ త్రిపాఠి సూచించారు. ఏపీ ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయంలో మంగళవారం సాయంత్రం జ్యోతి ప్రజ్వలన జరిపి జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ ముఖేష్ త్రిపాఠి విద్యార్థులు, ప్రొఫెసర్లను ఉద్దేశించి ప్రసంగించారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వివిధ పాఠశాలల విద్యార్థులకు ప్రశంసా పత్రాలతో పాటు జ్ఞాపికలను ప్రదానం చేశారు. అనంతరం యూనివర్సిటీ ప్రో వైస్ ఛాన్సలర్ ఆచార్య నారాయణరావు, డీన్ డాక్టర్ రంజిత్ థాపా, ఇన్చార్జి రిజిస్ట్రార్ డాక్టర్ వినాయక్, సీఎఫ్ఎవో సుమ, కార్యక్రమ ఇన్చార్జి డాక్టర్ సుదర్శన్ గోవిందరాజన్లు ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ ముఖేష్ త్రిపాఠీని ఘనంగా సత్కరించారు. **తుళ్లూరు:** రాజధాని అమరావతిలోని విట్ యూనివర్సిటీలో మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిలుగా సైయింట్ వ్యవస్థాపక ఛైర్మన్ పద్మశ్రీ డాక్టర్ బి విఆర్ మోహన్ రెడ్డి,వైస్ ప్రెసిడెంట్, కెమిస్ట్రీ అధిపతి, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ డాక్టర్ రాకేశ్వర్ బండి చోర్, ఐటి లీడర్ వ్యవస్థాపకుడు, లీడర్ షిప్ కోచ్ న్యూజెర్సీ అనుబంధ ప్రొఫెసర్ సతీష్ రాజమణిలు హాజరయ్యారు. దేశంలోని 16 రాష్ట్రాలనుంచి పాఠశాలలు,కళాశాలల నుండి విద్యార్థులు,ఉపాధ్యాయులు సైన్స్ దినోత్సవం వేడుకలలో పాల్గొన్నారు. బివిఆర్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ కొత్త ఆవిష్కరణలు, పరిశోధనలలో కొత్త ఆలోచనలు కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. విట్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్వి కోటా రెడ్డి ,విట్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ జగదీష్ చంద్ర ముదిగంటి, డాక్టర్ శాంతాన్ మండల్ (డీన్ స్కూల్ ఆఫ్ అడ్వాన్స్డ్ సైన్సెస్), డాక్టర్ అమిత్ చవాన్(డైరెక్టర్ ఇన్నోవేషన్, ఇంక్యుబేషన్, ఎంట్రపెరెన్యూర్‌సెల్) , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో..

మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం వల్లభాపురపు ప్రసాద్ ఆధ్వర్యంలో పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు సుజాతకుమారి అంగన్వాడీ టీచర్ సంసాద్ బేగం, విద్యార్థులు పాల్గొన్నారు. **పెదనందిపాడు రూరల్ :**స్థానిక నంది పాఠశాలలో మంగళవారం సైన్స్ డే సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన సైన్స్ నమూనాలను ప్రదర్శించి పలువురి అభినందనలను పొందారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ పిఎస్ కళాశాల ప్రిన్సిపాల్ వీర రాఘవయ్య, ఎన్.సి.సి అధికారి పాతూరి శ్రీనివాస్,పాల్గొన్నారు.**పొన్నూరు రూరల్ :** పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో నేషనల్ సైన్స్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా షేక్. రేష్మ ఎంబిబిఎస్ ఎండి పీడియాట్రిక్స్ మెడికల్ ఆఫీసర్ సిహెచ్సి పాల్గొన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు తయారు చేసిన సైన్స్ కు సంబంధించిన మెడల్స్ ప్రాజెక్టును పరిశీలించారు ఎస్ఎఫ్ఎన్ భాషా, డీన్ జానీ, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు. **మేడికొండూరు:** సివి రామన్‌లో ఉన్న సృజనాత్మక శాస్త్ర సాంకేతిక, పరిజ్ఞానం, కష్టపడే విధానం ప్రతి విద్యార్థి నేర్చుకుని శాస్త్ర పరిజ్ఞానంలో దేశానికి, సమాజానికి ఉపయోగపడే సాధనాలుగా ప్రతి విద్యార్థి తయారవ్వాలని పేరేచర్ల బాసర సూర్య స్కూల్ డైరెక్టర్ సాదినేని మురళీ మోహన్ అన్నారు. సైన్స్ డే సందర్భంగా పేరేచర్ల సూర్య బాసర స్కూల్లో మంగళవారం వైన్ సెన్స్ పో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రయోగాత్మకంగా పలు రకాల ప్రాజెక్టులు తయారుచేసి వాటి ఉపయోగాలను తెలిపారు. కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపల్ కె.విల్సన్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకత వెలికి తీసి వ్యక్తిగతంగాను, దేశానికి సంపద ఉత్పత్తికి కారకులుగా ఎదగాలన్నారు. అధ్యాపకులు అల్లా బక్షు, హైమావతి, శ్రీనివాసచారి, పవన్ కుమార్ పాల్గొన్నారు.

మంగళగిరి: మంగళగిరి తెనాలి రోడ్డులోని శ్రీ చైతన్య స్కూల్ ఆవరణంలో మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవం జరిగింది. ముఖ్యఅతిథిగా డాక్టర్ కెవిఎస్ సాయి ప్రసాద్ హాజరై ఎగ్జిబిషన్ ప్రారంభించారు. ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రిన్సిపాల్ ఎం. కరుణాకర్, అకాడమిక్ డీన్ సిహెచ్ సురేష్ బాబు, కో-ఆర్డినేటర్ చక్రధర్ ప్రసాద్, ఈజిఎం మురళీకృష్ణ, ఏజీఎం వివిఆర్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

ధోబి రేవులు నిర్మాణం చేపట్టాలి

ప్రజాశక్తి - దుగ్గిరాల: రజక వృత్తి నిర్వహణకు అవసరమైన దోభిరేవుల నిర్మాణానికి పంచాయతీ,మండల అధికారులు తగు చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లభాపురం వెంకటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. దుగ్గిరాల రామాలయం వద్ద దిడ్డల వెంకటేశ్వర్లు అధ్యక్షతన మంగళవారం జరిగిన సమావేశంలో వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వృత్తి నిర్వహణకు తెనాలి కాలవ పక్కన దోభిరేవుల నిర్మాణం లేకపోవడం వలన రజక వృత్తిదారులు వత్తి నిర్వహణకు అనేక ఆటంకాలు ఏర్పడుతున్నాయని, అలాగే ప్రమాదాలకు గురయ్యే అవకాశం కూడా ఉందని వాపోయారు. వెంటనే తగు చర్యలు తీసుకోని ధోబీ రేవులను నిర్మించాలని కోరారు. అనంతరం రజక వృత్తిదారుల గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా రావూరి ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా దిడ్డల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా ఓలేటి శ్రీనివాస్,జి నాగరాజు, సహాయ కార్యదర్శులుగా టి. గోపిరాజు, ఆర్.శ్రీనివాస్, కోశాధికారిగా ఆర్.జయంత్,మరికొంత మందిని సభ్యులుగా ఎన్నుకున్నారు.

ప్రైవేట్ స్థలంలో ప్రభుత్వ నిర్మాణాలు

ప్రజాశక్తి - తాడేపల్లి :తాడేపల్లి బైపాసు రోడ్డు వెంబడి పిఎస్ఆర్ కళ్యాణ మండపం దాటిన తర్వాత అవర్ ప్లేస్ రోడ్డులో ఇటీవల కొంతమంది బిల్డర్స్ వెంచర్ వేశారు. నిబంధనల ప్రకారం, ఇక్కడ పార్కు నిర్మాణం కోసం అపార్టుమెంట్ వాసులంతా కలిసి కొంత స్థలాన్ని వదిలిపెట్టారు. అలా వదిలిపెట్టిన స్థలంలో మంగళవారం కార్పొరేషన్ అధికారులు మంచినీటి వాటర్ ట్యాంకు పనులు చేపట్టారు. ప్రైవేట్ స్థలంలో తమ అపార్టుమెంట్ వాసుల కోసం పార్కు నిర్మాణం చేయ దలచుకున్న స్థలంలో వాటర్ ట్యాంకు ఎలా నిర్మిస్తారంటూ స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేశారు. పైన అధికారులు పనులు కొనసాగించడంతో స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే ఆర్కేను కలిసి సమస్యను తెలిపేందుకు స్థానికులు సమాయత్తమవుతున్నారు.

ఘనంగా టైలర్స్ డే వేడుకలు

ప్రజాశక్తి - తుళ్లూరు:మామూలు వస్త్రాన్ని కత్తిరించి కలిపి కుట్టి ఓ రూపు,హుందాతనాన్ని తెచ్చే దర్జీ (టైలర్)ల జీవితాలలో దర్జా మాయ మైందని రాజధాని ప్రాంతం తుళ్లూరు టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ జానీ (రేమాండ్స్ టైలర్) ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ టైలర్స్ డే వేడుకల్లో భాగంగా షేక్ మస్తాన్ వలీ జెండాను ఎగురవేశారు. ఇటీవల మరణించిన టైలర్ ఎస్ ఎం జానీకి నివాళులర్పించారు. సభలో షేక్ జానీ మాట్లాడుతూ,ర్మన్ శాస్త్రవేత్త విలియం హౌం 1916లో కుట్టు మిషను కు రూపకల్పన చేశారని,ఫిబ్రవరి 28 న ఆయన పుట్టినరోజును జాతీయ టైలర్స్ డే గా జరుపుకోవడం జరుగుతోందని చెప్పారు.కార్యక్రమంలో టైలర్స్ పేరం బాబూరావు, ఎస్ కె వలీ,షేక్ కబీర్ దాస్,షేక్ గౌస్,కుమార్,కోటేశ్వరి,భవాని పాల్గొన్నారు.

తుళ్లూరులో జెండా ఎగుర వేస్తున్న టైలర్స్

పొన్నూరు రూరల్: పొన్నూరు పట్టణ, నిడుబ్రోలు టైలర్స్ మంగళవారం పొన్నూరు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. తోటమ్మా గుడి వద్ద ఉన్న టైలర్స్ ఆఫీస్‌లో జండా ఆవిష్కరించి ఏపీజే అబ్దుల్ కలాం షాది ఖానాలో సమావేశమయ్యారు. పొన్నూరు పట్టణ, నిడుబ్రోలు టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలుగా బండారు ఉమామహేశ్వరి ఎన్నికైనారు, ఆమెకి పలువురు శుభాకాంక్షలు తెలిపారు. మాజీ అధ్యక్షులు బొంబాయి బాబు, హుసేన్, మౌలాలి, సుధా , జిలాని, జానీ, టైలర్స్ పాల్గొన్నారు,

కుంచనపల్లిలో నాగదుర్గకు బండిన అందజేస్తున్న నాయకులు

ప్రాతూరులో ఎన్. రాముకు బండిని అందజేస్తున్న నాయకులు

చిరువ్యాపారులకు చెక్కబల్ల బండ్లు అందజేత

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఎంటిఎంసీ పరిధిలోని కుంచనపల్లిలో చిరు వ్యాపారి ముద్ర బోయిన శివ నాగ దుర్గకు మంగళవారం టిడిపి నాయకులు చెక్కబల్ల బండిని కుంచనపల్లి టిడిపి కార్యాలయం వద్ద అందజేశారు. నాగ దుర్గ టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్‌కు తనకు బండి కావాలని అర్జీ రూపంలో విన్నవించగా స్పందించిన నారా లోకేష్ చిరు వ్యాపారికి చెక్కబల్ల బండిని అందజేశారని టిడిపి మండల అధ్యక్షులు ఎ.సుబ్బారావు తెలిపారు. టిడిపి గ్రామ అధ్యక్షులు కె.కోటేశ్వరరావు, టిడిపి గ్రామ ప్రధాన కార్యదర్శి బి.రమేష్, తెలుగు రైతు కార్య నిర్వాహణ కార్యదర్శి ఎస్ .శ్రీనివాసరావు, మంగళగిరి నియోజకవర్గ క్రిస్టియన్ సెల్ కార్యనిర్వాహణ కార్యదర్శి కె.మాణిక్యరావు, కె. అశోక్, కె.కృష్ణ బాబు, టీఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షుడు జి. ప్రవీణ్, పాల్గొన్నారు.

ప్రాతూరులో టిఫిన్ బండి అందజేత

ఎంటిఎంసి పరిధిలోని ప్రాతూరు గ్రామానికి చెందిన నందేటి రాము అద్దె టిఫిన్ బండి పై వ్యాపారం చేస్తున్న రాము టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్‌కు అర్జీ రూపంలో సహాయం చేయాలని కోరగా, స్పందించిన నారా లోకేష్ టిఫిన్ బండిని రాముకి అందజేసినట్లు ప్రాతూరు గ్రామ టిడిపిఅధ్యక్షులు అరవపల్లి శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం గ్రామ ప్రధాన కార్యదర్శి ప్రాతూరు రాజేష్, కావూరు రాకేష్, పాటిబండ్ల వంశీ, సంకూరు పథ్వీరాజ్, పి. చైతన్య, పి. సాగర్, బి. ప్రకాష్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి

పట్టణంలోని 18వ వార్డుకు చెందిన జి.కృష్ణ, వి.నాగమల్లేశ్వరిలకు చిరు వ్యాపారాలు నిర్వహించుకునేందుకు టిడిపి నాయకులు టిఫిన్, తోపుడుబండ్లు అందజేశారు. కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు వి.వెంకట్రావు, ఎస్సి సెల్ అధ్యక్షుడు ఇ.భాస్కర్, ఎం.గోపాలరావు, ఎండి బాషా, ఎండి అమీర్ తదితరులు పాల్గొన్నారు.

పోలకంపాడులో అన్నదానం

ప్రజాశక్తి-తాడేపల్లి

పట్టణంలోని పోలకంపాడు పోలకమ్మతల్లి దేవస్థానం 15వ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైసిపి పట్టణ కన్వీనర్ వేణుగోపాలస్వామిరెడ్డి, కమిటీ నాయకులు వంగాదేవ, పి.సత్యనారాయణ, బి. ప్రభుదాసు, పి.వెంకటేశ్వరరావు, ఎ.సత్యనారాయణ పాల్గొన్నారు.

బాధితులకు ఆర్థికసాయం అందజేత

ప్రజాశక్తి-తాడేపల్లి

ఇటీవల రాజధాని ముఖద్వారమైన ఉండవల్లి సెంటర్‌లో లిఫ్టు వైరు తెగి తీవ్రగాయాలైన తండ్రీకొడుకులకు మంగళవారం ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి రూ.20,000 ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో వైసిపి తాడేపల్లి పట్టణ కన్వీనర్ బి.వేణుగోపాలస్వామిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ.డేవిడ్ రాజు, టి.మహేశ్, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ ఎం.వెంకట్రామరెడ్డి పాల్గొన్నారు.

విరాళం అందజేస్తున్న వైసిపి నాయకులు

మసీదు నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి - తాడేపల్లి

పోలకంపాడులో నూతనంగా నిర్మిస్తున్న మజీదుకు స్థానిక ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి అందించిన రూ.1 లక్ష విరాళాన్ని నాయకులు మంగళవారం అందజేశారు. వైసిపి పట్టణ కన్వీనర్ బి.వేణు గోపాలస్వామిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ.డేవిడ్ రాజు, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ ఎం.వెంకట్రామరెడ్డి, మజీద్ ప్రెసిడెంట్ అబ్దుల్ ఆసనుకు, టి.మహేశ్, ఇమామ్ అబ్దుల్ రహీం, ప్రెసిడెంట్ ఎస్‌కె ఖుదూస్, ఎస్.గౌసుబాయ్, రెహమాన్, జానీ, ఎస్‌కె అమీర్, ఎండి మొహిద్దీన్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ట్రైసైకిల్‌ను అందజేస్తున్న క్లబ్ సభ్యులు

మూడు చక్రాల వాహనాలు అందజేత

ప్రజాశక్తి- పొన్నూరు రూరల్

రోటరీ క్లబ్ రీజనల్ చైర్మన్ నన్నపనేని బాలకృష్ణ జన్మదిన సందర్భంగా ములుకుదురు గ్రామానికి చెందిన కందుల వెంకటేశ్వరరావు (44) పోలియోతో బాధపడుతున్నాడు. అతని జీవనాధారం కోసం ముడుచక్రాల వాహనాన్ని రోటరీ రీజనల్ చైర్మన్ నన్నపనేని బాలకృష్ణ సహకారంతో మంగళవారం అందజేశారు. ఈకార్యక్రమంలో ప్రెసిడెంట్ బి.రామారావు, మేగనాథ్, జిలానీ, ప్రదీప్, విజయకుమార్, డా. రాకేష్ దేవ్ , తోట భానుప్రసాద్, ఇతర రోటరీ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

నారాలోకేష్ సహకారంతో

ప్రజాశక్తి- మంగళగిరి

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సహకారంతో మంగళవారం పట్నంలోని 30వ వార్డు చెందిన సయ్యద్ కాలేషాకు టిడిపి నాయకులు మూడు చక్రాల బండిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పి శ్రీనివాసరావు, షేక్ రియాజ్, గోవాడ దుర్గారావు, బి శివ శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

సైన్స్‌డే నిర్వహణతో ఆలోచనలకు రూపం

ప్రత్తిపాడులోని అక్షయ పాఠశాల విద్యార్థుల నమూనాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

సైన్స్ డే నిర్వహణ విద్యార్థుల్లో కొత్త ఆలోచనలను పుట్టిస్తుందని, పరికరాల తయారీకి ఉత్సుకతను కలిగిస్తుందని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు. సైన్స్‌డేలో భాగంగా నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడులోని అక్షయ విద్యాలయంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమానికి లక్ష్మణరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విద్యార్థుల నమూనాలను పరిశీలించి వాటి వివరాలు అడిగి అభినందించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో లక్ష్మణరావు మాట్లాడుతూ నోబెల్ బహుమతి గ్రహీత సివి రామన్ జయంతి సందర్భంగా ప్రతి ఏడాది ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ డే నిర్వహిస్తారని చెప్పారు. నోబెల్ బహుమతి ఏ రంగాల్లో ఇస్తారో వివరించారు. మిర్చి కళ్లంలో ఆరబెట్టిన మిర్చి పంట వర్షానికి తడవకుండా ఆటోమెటిక్‌గా కాపాడే పట్టా నమూనాను రూపొందించిన విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి మంచి ఆలోచనలు అందరికీ రావాలని, అవి రైతులకు ఉపయుక్తంగా ఉంటాయని చెప్పారు. చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ వెలగ శ్రీవల్లి, కరస్పాండెంట్ వెలగా రాఘవయ్య చౌదరి, ప్రొఫెసర్ డాక్టర్ యామిని పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుంటూరు : వైజ్ఞానిక ప్రదర్శనల ముఖ్య ఉద్దేశం విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీయటం ద్వారా వారిలో నూతన ఉత్తేజం, కొత్తరకంగా ఆలోచించడం, తద్వారా విద్యార్థి మస్తిష్కానికి పదును పెట్టటం అని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు. పాతగుంటూరు, కన్నా పాఠశాలలో మూడ్రోజులుగా నిర్వహిస్తున్న వైజ్ఞానిక ప్రదర్శనల ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న లక్ష్మణరావు మాట్లాడుతూ 600పైగా ప్రదర్శనలు విద్యార్థులు తయారు చేసి ప్రదర్శించటం కన్నా విద్యాసంస్థల ప్రతిభకు నిదర్శనమన్నారు. కార్యక్రమంలో కన్నా విద్యాసంస్థల అధినేత కన్నా మాస్టర్, ప్రిన్సిపాల్ శ్రీదేవి, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ప్రసాదరావును సన్మానిస్తున్న జెవివి నాయకులు

జన్యుమార్పిడి పంటలు పర్యావరణ సమతుల్యతకు నష్టం

ప్రజాశక్తి-గుంటూరు

జన్యుమార్పిడి పంటల వల్ల పర్యావరణ సమతుల్యానికి నష్టమని లాంఫాం సీనియర్ సైంటిస్ట్ జిఎంఆర్ ప్రసాదరావు అన్నారు. జెవివి ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా మహిళా డిగ్రీ కాలేజిలో నిర్వహించిన సెమినార్‌లో ప్రసాదరావు మాట్లాడుతూ జన్యుమార్పిడి పంటల వల్ల కలిగే నష్టాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. జెవివి జిల్లా ఉపాధ్యక్షులు టిఆర్ రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు పురాతన సంప్రదాయాల పేరుతో జరుగుతున్న మూఢనమ్మకాలను వదిలి నవీన విజ్ఞాన శాస్త్రాన్ని అనుసరించాలని సూచించారు. శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ కొల్లా రాజమోహన్, ప్రొఫెసర్ ఎన్.వేణుగోపాలరావు, ప్రిన్సిపాల్ వి.జ్యోత్స్నకుమారి, అంకమ్మ, హనుమంతరాజు, వెంకటరావు, ప్రవీణ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైన్ షాపు పెట్టొద్దని మహిళలు నిరసన

ప్రజాశక్తి - తెనాలి : జనావాసాల మధ్య వైన్ షాపును పెట్టొద్దని మహిళలు నిరసన చేపట్టారు. స్థానిక 12వ వార్డులో ఎస్సీ, ఎస్టీ జనాభా కలిగిన ప్రాంతంలో బ్రాందీ షాప్ ఏర్పాటు చేయటంపై మంగళవారం ఆందోళన చేశారు. ఈ ప్రాంతంలోని వారంతా కూలీ లేనని, ఇక్కడ షాపు ఏర్పాటు చేస్తే కుటుంబాలు ఛిన్నాభిన్నం అవుతాయని ఆవేదనకు గురయ్యారు. అసాంఘిక కార్యక్రమాలతోపాటు మహిళలకు వేధింపులు ఎదురవుతాయని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే స్పందించి వైన్‌షాప్ ఏర్పాటును విరమించుకోవాలని కోరారు. దీనిపై ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తామని చెప్పారు. కార్యక్రమంలో కేతావత్ రజనీబాయి, అంజలిబాయి, లక్ష్మీబాయి జె.శాంతి, ఐ.కృష్ణ, రామచంద్ర, రాజేష్ కుమార్ పాల్గొన్నారు.

పన్నులు సకాలంలో చెల్లించాలి

ప్రజాశక్తి-గుంటూరు

నగర అభివృద్ధిలో పన్నులు కీలకమని, కావున ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించి, నగర అభివృద్ధికి సహకరించాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఆస్తి, నీటి, ఖాళీస్థల పన్ను చెల్లింపుదారులకు ఉదయం 8 నుండి రాత్రి 8 గంటల వరకు క్యాష్ కౌంటర్లు పని చేస్తాయని పేర్కొన్నారు. జిఎంసి ప్రధాన కార్యాలయం, సర్కిల్ కార్యాలయంల్లోని క్యాష్ కౌంటర్లతో పాటు అదనంగా నగరంలోని భారత్‌పేట 140 సచివాలయం, వసంతరాయపురం 148 సచివాలయం, పెద్ద పలకలూరు రోడ్డులోని 106వ సచివాలయాల్లో కూడా ప్రత్యేక క్యాష్ కౌంటర్లు ఏర్పాటు చేశామని, ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. సచివాలయ కార్యదర్శులు పన్ను బకాయిదార్లకు పన్ను చెల్లింపుపై ఇప్పటికే సమాచారం తెలిపారని, పన్ను చెల్లించని వారికి నీటి కుళాయిలు, అత్యవసర సేవల నిలుపుదల నోటీసులు, ఆర్ఆర్ యాక్ట్ అమలుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

సుమేధా హైస్కూల్లో విజ్ఞాన ప్రదర్శన

ప్రజాశక్తి-గుంటూరు

ఎన్‌జిఒస్ కాలనీలోని సుమేధా హైస్కూల్లో జాతీయ విజ్ఞాన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు లెడ్ కాన్ఫరెన్స్ నిర్వహించి, ఈ సంవత్సరం నేర్చుకున్న పాఠ్యాంశాలను ప్రాజెక్ట్‌లు, చార్టులు రూపంలో ప్రదర్శించారు. ముఖ్య అతిథులుగా లీడ్ కంపెనీ ప్రతినిధులు ప్రశాంత్, సంతోష్, డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

విజ్ఞాన్ యూనివర్సిటీలో సైన్స్‌డే

ప్రజాశక్తి-గుంటూరు

భారతదేశాన్ని సూపర్ పవర్‌గా మార్చే బాధ్యత భావిభారత పౌరులైన విద్యార్థులదేనని హైదరాబాద్‌లోని ఇంటర్నేషనల్ అడ్వాన్స్ రీసెర్చ్ సెంటర్ ఫర్ పౌడర్ మెటలర్జీ అండ్ న్యూ మెటీరియల్స్ సైంటిస్ట్ డాక్టర్ బులుసు వెంకట శారద అన్నారు. వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో నిర్వహించిన సైన్స్ దినోత్సవంలో ఆమె 'మెటీరియల్స్ అండ్ టెక్నాలజీస్ ఫర్ ఎనర్జీ స్టోరేజ్ అండ్ బయోమెడికల్' అనే అంశంపై మాట్లాడారు. వీసీ ప్రొఫెసర్ పి.నాగభూషణ్, స్కూల్ ఆఫ్ అప్లైడ్ సైన్స్ అండ్ హ్యుమానిటీస్ డిపార్ట్‌మెంట్ డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పరిశీలిస్తున్న కార్పొరేటర్

అబ్బుర పరచిన ఎంవిఎస్ స్కూల్లో విద్యార్థుల నమూనాలు

ప్రజాశక్తి-గుంటూరు : పుచ్చలపల్లి సుందరయ్య నగర్‌లోని ప్రొఫెసర్ ఎంవిఎస్ కోటేశ్వరరావు మెమోరియల్ స్కూల్లో జాతీయ 60 అంశాలపై ప్రాజెక్టులు రూపొందించి విద్యార్థులు ప్రదర్శించారు. ఈ ప్రదర్శనను స్థానిక 41వ డివిజన్ కార్పొరేటర్ స్మితాపద్మజ ప్రారంభించారు. విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని పెంచటానికి ఇటువంటి ప్రదర్శనలు ఉపయోగపడతాయని స్కూల్ ప్రిన్సిపాల్ తాండవకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ దివ్య పేర్కొన్నారు. ప్రదర్శనను అడవితక్కెళ్లపాడు జెడ్పీహైస్కూల్, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రవి, టి.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు అరుణ, విఆర్ విత్‌యు ట్రస్ట్ సభ్యులు అయ్యప్ప, శ్రవణ్, విద్యార్థులు, తల్లిదండ్రులు సందర్శించారు.

బిజెపి విధానాలను తిప్పికొట్టాలి : సిపిఎం

ప్రజాశక్తి - ఫిరంగిపురం

సమావేశంలో మాట్లాడుతున్న పాశం రామారావు

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు పోరాటాలతో తిప్పికొట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన ఫిరంగిపురంలో ఇ.హరిబాబు అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన సిపిఎం మండల విస్తృత సమావేశంలో రామారావు మాట్లాడారు. కేంద్రం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్లో వ్యవసాయ సబ్సిడీలు, ఉపాధి హామీకి నిధులు తగ్గించారని, కార్పొరేట్లకు మాత్రం రాయితీల పేరుతో దోచి పెడుతున్నారని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలు, బ్యాంకుల నిర్మాణం, ఏర్పాటులో పాత్రలేని బిజెపి వాటిని అమ్మడానికి, దేశానికి తీవ్ర నష్టం చేయడానికి పూనుకుందని మండిపడ్డారు. దేశ సంపదను తన స్నేహితుడు అదానీకి మోడీ కట్టబెడుతున్నాడని, ఇప్పటికే పోర్టులు, విమానాశ్రయాలు అదానీ పరమయ్యాయని అన్నారు. ఈ విధానాలపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత పెరుగుతోందని, అయితే దీన్ని పక్కదారి పట్టించేందుకు మతోన్మాద అజెండాను ముందుకు తెస్తున్న బిజెపి మత ఘర్షణలు సృష్టిస్తోందని విమర్శించారు. మరోవైపు రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేస్తున్నా రాష్ట్రంలోని అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపితోపాటు జనసేన బిజెపికి అనుకూలంగా వ్యవహరిస్తున్నాయని అన్నారు. సిపిఎం జిల్లా నాయకులు బి.శ్రీనివాసరావు మాట్లాడుత నకిలీ విత్తనాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నా ప్రభుత్వాల్లో కదలిక లేదని, రైతులను ఆదుకోవడం, కంపెనీలపై చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. అకిరా పత్తి విత్తనాలతో రైతులు నష్టపోయారన్నారు. ఫిరంగిపురం మండలంలో అన్ని రకాల పంటల దిగుబడి తగ్గిందని, వీరిని ఆదుకోవాలని కోరారు. సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి షేక్ మస్తాన్‌వలి, నాయకులు ఎం.అంకమ్మరావు, అంజిరెడ్డి ప్రసాద్, రామారావు, కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గీతాంజలి హైస్కూల్లో సైన్స్ ఎక్స్‌పో

ప్రజాశక్తి-గుంటూరు

ఏటీ అగ్రహారంలోని గీతాంజలి హైస్కూల్లో సైన్స్ ఎక్స్‌పో నిర్వహించగా స్కూల్ డైరెక్టర్ షేక్ హుస్సేన్ ప్రారంభించారు. సివి రామన్ కనుగొన్న రామన్ ఎఫెక్ట్ భారతదేశ వైజ్ఞానిక చరిత్రలో ఒక మైలురాయి అయ్యిందని చెప్పారు. ఎక్స్‌పో తయారుచేసిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. స్కూల్ ప్రిన్సిపల్ షేక్.షంషాద్‌భాను ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జైన్ హైస్కూల్లో వైజ్ఞానిక ప్రదర్శన

ప్రజాశక్తి-గుంటూరు

విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీయటానికి వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదపడతాయని జైన్ హైస్కూల్ డైరెక్టర్ ఎమ్‌డి.మున్ను అన్నారు. సంగడిగుంటలోని జైన్ స్కూల్లో నిర్వహించిన సైన్స్ ఎక్స్‌పోను ఆయన ప్రారంభించగా ప్రిన్సిపాల్ పి.కనకదుర్గ మాట్లాడారు. సైన్స్ టీచర్లు సబీహా, రమాదేవి, షబానా, మేరీదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

కెఎల్‌పిలో సైన్స్ దినోత్సవం

ప్రజాశక్తి-గుంటూరు

జెకెసి కాలేజి రోడ్డులోని డాక్టర్ కెఎల్‌పి స్కూల్లో సైన్స్ ఎక్స్‌పో నిర్వహించారు. స్కూల్ సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్, జెకెసి కాలేజి రిటైర్డ్ కెమిస్ట్రీ లెక్చరర్ అండ్ హెచ్ఒడి డాక్టర్ శాఖమూరి శివరాంబాబు, ప్రిన్సిపాల్ వై.రధినీచౌదరి, పాఠశాల ఏఒ కె.వెంకటరావు తదితరులు సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

హిందూ ఫార్మసీలో...

మాట్లాడుతున్న మధుసూదనరావు

అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కాలేజీలో కార్యక్రమానికి కళాశాల కార్యదర్శి డాక్టర్ ఎస్.మధుసూదనరావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ విద్యార్థులు సివి రామన్ జీవితాన్ని తెలుసుకొని స్ఫూర్తి పొందాలన్నారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు బహుమతులు అందేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం, ఫార్మా డి డైరెక్టర్ పి.సీతారామయ్య పాల్గొన్నారు.